# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 123 | శుక్రవారం 02 -05 -2025 | పేజీలు : 12 | వెల - 3




# మోదీ గారూ...

## ఈసారైనా అమరావతి కట్టేనా? లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల




**అమరావతిపై ప్రధాని మోదీకి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నలు**

**గత హామీల గుర్తుగా అమరావతి మట్టిని ప్రధానికి పంపుతున్నట్లు వెల్లడి**

**రాజధాని నిర్మాణానికి రూ.1.5 లక్షల కోట్లు బేషరతుగా ఇవ్వాలని డిమాండ్**

**ఢిల్లీని మించిన రాజధాని కడతామని లిఖిత హామీ కోరిన షర్మిల**

**విభజన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, విభజన హామీల అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, అమరావతి మట్టిని ప్రధానికి బహుమతిగా పంపుతున్నట్లు ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.

-మిగతా 2లో

## ఇంతకాలం టీడీపీకేనని నిర్ణయం
## చివర్లో అనూహ్య మార్పు
## పశ్చిమ డీసీసీబీ టీడీపీ..
## తూర్పు జనసేనకు పంపకాలు
## రెండ్రోజుల్లో అధికారిక ప్రకటన
## పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డికి ఛాన్స్!
## నిరాశలో టీడీపీ ఆశావహులు
## కోనసీమకు డీసీఎంఎస్ చైర్మన్
## ఇద్దరు టీడీపీ నేతల పరిశీలన




# ఆశలు..గల్లాస్!

వివరాలు 2లో

(కాకినాడ, చీఫ్ బ్యూరో పల్లె వెలుగు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ పదవీ పంపకం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. ఆఖర్లో అనూహ్యంగా ఈ కీలక పదవిని జనసేన ఎగరేసుకుపోయింది. ఈ కుర్చీ టీడీపీ తీసుకోవాలని తొలుత నిర?యం జరగ్గా ఆఖరి నిమిషంలో సమీకరణాలన్నీ మారిపోయాయి. టీడీపీకి బదులు జనసేనకు డీసీసీబీ ఇచ్చేయాలని నిర?యం జరిగింది. పశ్చిమ డీసీసీబీ టీడీపీ, తూర్పుగోదావరి డీసీసీబీ జనసేన తీసుకునేలా ఎట్టకేలకు నిర?యించారు. జనసేన నుంచి పిఠాపురం ఇన్‌ఛార్జి మర్రెడ్డికి పదవి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటు చైర్మన్ కుర్చీ టీడీపీదేనని ఇంతకాలం భావించిన ఆశావహులు తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోయారు. ఎమ్మెల్యేల వద్ద నిట్టూర్చుతున్నారు. కాగా డీసీఎంఎస్ చైర్మన్ పదవికి కోనసీమ జిల్లాకు చెందిన ఇద్ద రు టీడీపీ నేతల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఆఖర్లో అనూహ్యంగా.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ కుర్చీ అంటే అదో హోదా. రాష్ట్రంలో అతిపెద్ద డీసీసీబీ తూర్పుగోదావరిదే. కూటమి అధికారంలోకి రావడంతో ఈ పదవి దక్కించుకోవాలని మూడు నెలలుగా అనేక మంది టీడీ పీ నేతలు పావులు కదిపారు. ఉభయగోదావరి జిల్లాల నేతలు అధిషా'నం వద్ద పంచాయతీ పెట్టి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ కుర్చీ జనసేనకు.. తూర్పుగోదావరి టీడీ పీకి ఇచ్చేలా కొంత కాలం కిందట నిర?యిం చారు. దీంతో ఉమ్మడి



## రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరు

**ఆపాలనుకునే వారి కళ్లు, కాళ్లు కాలిపోతాయి**

**ఆర్టీసీలో సమ్మె పోటు రాష్ట్రానికే నష్టం**

**సమ్మె విషయంలో చర్చిద్దాం.. చేయగలిగింది చేస్తాం**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదు.. అందరూ సహకరించాలి**

**15 నెలలుగా ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాం**

**పదేళ్లలో రూ.8లక్షల కోట్లు ఎటు వెళ్లాయో తెలియట్లే**

**కపటనాటక సూత్రధారి కేసీఆర్ బయల్దేరాడు.. జాగ్రత్త**


**పథకాలు, వాటి అమల్లో తెలంగాణ నం.1గా నిలిచింది**

**కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిశీలించండి**

**కేంద్రానికి సహకరించేందుకు సిద్ధం: ముఖ్యమంత్రి రేవంత్**

2లో

## అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం



**ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం**

**కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య**

**అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు**

# రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరు

రాష్ట్రంలో పదేళ్లలో ఆర్థిక ఉగ్రవాదం, విధ్వంసం జరిగింది. దేశంలో, రాష్ట్రంలో పేదవాళ్లు మరింత పేదవాళ్లయ్యారు. కేసీఆర్ కుటుంబానికి మాత్రం టీవీలు, పేపర్లు, ఫామ్‌హౌస్‌లు, వ్యాపారాలు, వేల కోట్ల ఆస్తులు వచ్చాయి. తప్పులు చేసి.. మళ్లీ ఇప్పుడు వచ్చి అధికారం ఇవ్వాలని అడుగుతున్నారు. కొత్త ముసుగుతో కపటనాటక సూత్రధారి కేసీఆర్ మళ్లీ బయలుదేరాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరని, ఎవరైనా ఆపాలనుకుంటే వారి కళ్లు, కాళ్లు కాలిపోతాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ అని, తెలంగాణ మోడల్‌నే కేంద్ర ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. త్వరలో రాబోయే గిగ్ వర్కర్స్ పాలసీ కూడా దేశానికి రోల్ మోడల్ అవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, గిగ్ వర్కర్స్ పాలసీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, శాంతి భద్రతలను కాపాడడంలో, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో, నిరుద్యోగసమస్యను పరిష్కరించడంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. గురువారం కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన 'మే' డే వేడుకలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శ్రమశక్తి, ఉత్తమ యాజమాన్య అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీలో మళ్లీ సమ్మె అని చర్చలు చేస్తున్నారని, రాజకీయ నేపథ్యంలో ఎవరైనా సమ్మెకు ప్రోత్సహిస్తే మొత్తం సంస్థే దెబ్బతినే పరిస్థితి ఉంటుందని, సమ్మె పోటు రాష్ట్రానికే నష్టమన్నారు. ఈ సందర్భంగా పంతాలకు, పట్టింపులకు వెళ్లకుండా చర్చిద్దామని, చేయగలిగింది చేస్తామని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న ప్రభుత్వంలో సమ్మెల పేరుతో, ఇతర కారణాలతో.. తప్పు జరిగితే మళ్లీ పునరుద్ధరించడానికి అవకాశాలు లేవన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యం బాగాలేదని, అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రతి నెలా రూ.18,500 కోట్లు ఆదాయం వస్తుందని, వీటిలో రూ.6,500 కోట్లు అప్పులకు చెల్లిస్తున్నామని, రూ.6వేల కోట్లు జీతభత్యాలు, పింఛన్‌లకు ఇస్తున్నామని, ఇవి పోను మిగిలేది రూ.5,500 కోట్లేనని చెప్పారు. ఇందులోనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కనీసం నెలకు రూ.22,500 కోట్లు ఉంటే ప్రాథమిక అవసరాలు తీర్చుకోగలుగుతామన్నారు. కానీ రూ.12వేల కోట్ల ఆదాయం తక్కువ ఉందన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం, అధికారులను కార్మికుల సంఘాల ముందు కూర్చోపెడతానని.. ఏది అవసరంతో, ఏది ఖర్చు చేయమంటారో చెప్పండన్నారు. ఈ విషయంలో ఒక అడ్వైజరీ బోర్డు పెట్టుకుని, సూచనలు చేయాలన్నారు. అణా పైసా కూడా తాను ఇంటికి తీసుకెళ్లడంలేదని, ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడబోనని చెప్పారు. గడిచిన పదేళ్లలో ఒకటో తారీఖున జీతం పడిందా అని ప్రశ్నించారు. కానీ ప్రజాప్రభుత్వంలో మొదటి తేదీనే జీతం ఇస్తున్నామన్నారు.

**కేసీఆర్ ఒక్కరే 8లక్షల కోట్ల అప్పులు..** 60ఏండ్లు, 16 మంది ముఖ్యమంత్రులు కలిసి రూ.72వేల కోట్ల అప్పులు చేస్తే.. ఒక వ్యక్తి, ఒక పార్టీ, ఒక కుటుంబం పదేళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేసిందని కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2023 డిసెంబర్ 7న అధికారం తమకు వచ్చే నాటికి రూ.8.29లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు. కాళేశ్వరం నిర్మించిన కాంట్రాక్టర్లకు రూ.1.02 లక్షల కోట్ల బిల్లులు చెల్లించారని, కానీ మూడేళ్లలోనే కాళేశ్వరం కట్టడం, కూలడం జరిగిపోయిందన్నారు. రూ.1.02లక్షల కోట్లతో నిర్మించిన (సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ) ప్రాజెక్టులు కుప్పకూలిపోవడం ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. పేదోళ్లు కట్టుకునే గుడిసే కూడా కనీసం పదేళ్లు ఉంటుందన్నారు. రూ.8లక్షల కోట్లు ఎటు వెళ్లాయో కూడా ఆనవాళ్లు దొరకడంలేదన్నారు. 15 నెలల తమ ప్రభుత్వంలో రూ.1,58,000 కోట్ల అప్పులు చేస్తే.. ఇందులో రూ.1,52,000 కోట్లు బీఆర్ఎస్ చేసిన అప్పులకే చెల్లిస్తున్నామన్నారు. ప్రతీ నెలా సరాసరి రూ.10వేల కోట్లు అప్పులు చేసి కట్టాల్సి వస్తోందన్నారు. గడిచిన 15 నెలలు తాను, సహచర మంత్రులు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపామని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు యత్నిస్తున్నామని, అందరి సహకారం ఉండాలన్నారు.

**హౌలా మాటలు మాట్లాడుతున్నారు..** పదేళ్లు అధికారంలో ఉన్న వ్యక్తి.. అధికారం కోల్పోవడంతో ఆ బాధ, ఆవేదన మొత్తాన్ని వరంగల్ సభలో చెప్పారని, 40ఏళ్ల అధికారం అనుభవించిన వ్యక్తికి అంత విషం ఉంటుందా అని రేవంత్.. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. కడుపునిండా విషమేనని, మరో ఆలోచనే లేదన్నారు. అసెంబ్లీకి ఆయన పంపిన పిల్లలకే సమాధానం చెప్పడం లేదని అంటున్నారని, కానీ ఆయన పంపిన పిల్లలు (కేటీఆర్, హరీశ్) హౌలా మాటలు మాట్లాడుతున్నారని తాను ఎప్పుడో చెప్పానని అన్నారు. దళితుడిని సీఎం చేస్తానని చెయ్యలేదని, కనీసం ప్రతిపక్ష నేతగానైనా చేసి, పాపాలను కొన్నింటినైనా కడుక్కోవాలని కేసీఆర్‌కు సూచించారు.

**బీజేపీకి 400 సీట్లు వచ్చుంటే..** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వాళ్లు అనుకున్నట్లుగా 400 సీట్లు వచ్చుంటే ఈ పాటికే రిజర్వేషన్లు రద్దయి ఉండేవని, రాజ్యాంగం రూపు రేఖలే మారిపోయేవని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ రోజున కులగణన నిర్ణయమూ జరిగుండేది కాదన్నారు. రేవంత్‌రెడ్డి అమలు చేసిన దాన్ని మోదీ అనుసరిస్తున్నాడని చెప్పి బీజేపీ రాష్ట్ర నాయకులు కొంత అసూయ, దుఃఖంలో ఉన్నారని సీఎం ఎద్దేవా చేశారు. మోదీ ఏం ఆలోచిస్తున్నాడన్నది వారికి తెలియట్లేదని, ఈ పిల్లగాళ్ల మాటలను తాను పట్టించుకోమన్నారు. ఒత్తిడి, అవసరం మేరకు మోదీ ఈ నిర్ణయం తీసుకున్నా.. అంతిమంగా బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నారు.

**రాజ్యహింసకు మా ప్రభుత్వం వ్యతిరేకం** హింసకు తమ ప్రభుత్వం, పార్టీ వ్యతిరేకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హింస.. రాజ్యం చేసినా, సామాన్యుడు చేసినా, సంఘాలు చేసినా దానికి తాము వ్యతిరేకమన్నారు. హింసకు బదులుగా చర్చలు జరగాలన్నారు. ఎంత పెద్ద సమస్యకైనా చర్చలే పరిష్కారం అని విశ్వసించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. అయినా అధికారికంగా తమ అభిప్రాయంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మావోయిస్టుల అంశంలో కేంద్రానికి ఏం సూచిస్తున్నారన్న ప్రశ్నకు ఈ మేరకు స్పందించారు.

**కులగణనలో దేశానికి మోడల్** రాహుల్ గాంధీ 150 రోజులు 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ అన్ని వర్గాలను కలుస్తూ.. వారి అభిప్రాయాలను సేకరించి.. రాష్ట్రంలో కులగణన చేపట్టాలని సూచించారని అన్నారు. ఆయన సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమైందని, రాష్ట్ర ప్రభుత్వం చట్టం కూడా చేసిందన్నారు. ఇప్పుడు కేంద్రం కూడా జనగణనలో కులగణన చేర్చి తొందర్లోనే ఎవరు ఎంతమంది ఉన్నారనే లెక్కలను తేలుస్తామని ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన ప్రక్రియ చేపట్టేందుకు తెలంగాణ మోడల్‌ను పరిశీలించాలంటూ ప్రధాని మోదీని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

ఈ విషయంలో కేంద్రానికి సహకరించేందుకు.. కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారులను పంపితే కులగణన సర్వేకు సంబంధించి తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుంటామని చెప్పారు. లేదా.. తమనే ఢిల్లీకి రమ్మన్నా వెళతామన్నారు. బలహీన వర్గాల ప్రయోజనాల కోసం ఒక మెట్టు దిగే విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలూ లేవని స్పష్టం చేశారు. ఆలస్యంగానైనా .. కులగణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఈ ప్రక్రియను నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని, అమలులో ఆలస్యం చేస్తే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటి కల్లా ఈ ప్రక్రియను పూర్తి చేస్తారో చెప్పాల్సిన బాధ్యత ప్రధాని మోదీపై ఉందన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ బీసీ ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నేతలతో కలిసి సీఎం మాట్లాడారు.

# మోదీ గారూ...

## ఈసారైనా అమరావతి కట్టేనా?
## లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల


"ప్రధాని నరేంద్ర మోదీ గారూ, ఈసారైనా అమరావతి నిర్మాణం జరుగుతుందా? లేక మళ్లీ మట్టి మాత్రమేనా?" అంటూ షర్మిల సూటిగా ప్రశ్నించారు. పదేళ్ల క్రితం శంకుస్థాపన పేరుతో మట్టి తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో కొట్టారని, అశలపై నీళ్లు చల్లి వెళ్లారని ఆమె ఆరోపించారు. ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపన పేరుతో వస్తున్న మోదీకి, గత హామీలను గుర్తు చేయడానికే ఈ అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నామని షర్మిల తెలిపారు. ఈ మట్టిని చూసిన ప్రతిసారీ 2015 నాటి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలని, పదేళ్లుగా జరిగిన జాప్యంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవు పలికారు. ప్రధాని మోదీ అమరావతి గడ్డపై అడుగుపెట్టే ముందు, ఇక్కడి మట్టి సాక్షిగా ప్రమాణం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. మరోసారి ఆంధ్రులను మోసం చేయబోనని ఆయన స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేసిన షర్మిల, ఆ బాధ్యతకు కట్టుబడి ఉంటానని, ఢిల్లీని మించిన రాజధాని నిర్మిస్తానని ప్రధాని లిఖితపూర్వకంగా సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు అప్పుల భారం వద్దని, రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రూ.1.50 లక్షల కోట్లను మూడేళ్ల కాలంలో విడుదల చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ స్వయంగా ప్రకటన చేయాలని కోరారు. అదేవిధంగా, అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. గడిచిన పదేళ్లుగా అమలుకు నోచుకోని ఇతర విభజన హామీల అమలుపై కూడా ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ఆశలు..గల్లాస్!

జిల్లాకు చెందిన పలు పురు టీడీపీ ఆశావహులు తమ ప్రయత్నాలు ఆరంభించారు. ప్రధానంగా జడ్పీ చైర్మన్‌గా గతంలో పనిచేసిన జ్యోతుల నవీన్‌కు అవకాశం వస్తుందని ప్రచారం జరిగింది. కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ బాబి అయితే తనకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ రానందున డీసీసీబీ అయినా సాధించుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి వారి నుంచి లేఖలు సేకరించారు. కోనసీమ నుంచి మెట్ల రమణబాబు, మెట్ల నుంచి తోట నవీన్ తదితరులు ఆశలు పెంచుకున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు డీసీసీబీ నామినేటెడ్ చైర్మన్ పోస్టులు ప్రకటించి నప్పుడు ఆ జాబితాలో రెండు ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల చైర్మన్ల ప్రకటన వాయిదా ప డింది. తీరా పశ్చిమ డీసీసీబీ జనసేనకు బదు లు డీసీసీబీ ఇవ్వాలనే ఒత్తిడి పెరగడంతో సమీ కరణలు మార్చాల్సి వచ్చి ఉమ్మడి తూర్పు చైర్మ న్ పేరు వాయిదా వేశారు. మూడు రోజు లుగా ఈ రెండు జిల్లాలకు సంబంధించిన టీడీపీ నేత లతో పార్టీ పెద్దలు అమరావతిలో చర్చలు జరి పారు. పశ్చిమ డీసీసీబీ కుర్చీ టీడీపీ తీసుకుని ఉమ్మడి తూర్పు కుర్చీని జనసేనకు కేటాయిం చాలని తీర్మానించారు.అనేక తర్జనభర్జనల తర్వా త ఉమ్మడి తూర్పుగోదావరి డీసీ సీబీ చైర్మన్ కుర్చీ జనసేనకు ఇచ్చేయాలని టీడీపీ నిర్ణయిం చింది. కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఈసా రికి డీసీసీబీ ఉమ్మడి జిల్లాలో టీడీపీకే ఇచ్చేలా అధిష్టానాన్ని ఒప్పించే ప్రయత్నం చేసినా ఫలి తంలేదు. తాజా నిర్ణయంపై టీడీపీలో కొందరు ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు.అధిష్టానం వద్ద ఒకరిద్దరు ఎమ్మెల్యేలు ఇదే విషయం పెట్టినా పొత్తు ధర్మం పాటించాల్సిందేనని అధిష్టానం తేనేసి చెప్పింది. ఆశావహులు తమకు అన్యాయం జరిగిందంటూ టూ ఎమ్మెల్యేల వద్ద నిట్టూర్చుతున్నారు.

**ఆ కుర్చీ ఆయనకేనా..** డీసీసీబీ చైర్మన్‌గా పిఠాపురం ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పేరు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. పవన్‌కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తారని ఎన్నికల ముందు ప్రకటించిన వ్పటి నుంచి మర్రెడ్డి పార్టీలో క్రియా శీలకంగా పనిచేస్తున్నారు. అంతకుముందు అనపర్తి జన సేన నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఈయ న్ను పిఠాపురం తీసుకువచ్చారు.అప్పటి నుంచీ ఇప్పటి వరకు పిఠాపురం జనసేన పిఠాపురం ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు.ఈ నేపథ్యంలో ఈయనకు పదవి ఇవ్వాలని నిర్ణయం జరిగి నట్టు తెలిసింది. మరోపక్క మర్రెడ్డి తర్వాత పార్టీలో చేరిన తోట సుధీర్‌కు ఇప్పటికే పౌర సరఫరాల సంస్థ చైర్మన్, జిల్లా పార్టీ అ?ధ్య క్షుడు తుమ్మలబాబుకు కూడా చైర్మన్ పదవి ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వేముల పాటి అజయ్‌కు టిడ్కో చైర్మన్, హరిప్రసాద్‌కు ఎమ్మెల్సీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా తరఫున మర్రెడ్డి పేరు తర్వాత లిస్టులో ఉండడంతో ఇప్పుడు ఈయనకు డీసీసీబీ పదవి కట్ట బెట్టాలని పార్టీ యోచిస్తోంది.కోనసీమ జిల్లా కొత్తపేటకు చెం దిన బందారు శ్రీనివాస్ పేరు ప్రచారంలోకి వస్తున్నా మర్రెడ్డి వైపే మొగ్గుచూపుతున్నట్టు తెలిసింది.మర్రెడ్డిని డీసీసీబీ చైర్మన్‌గా పంపి ఎమ్మెల్సీ నాగబాబును పిఠాపురం ఇన్‌ఛార్జిగా నియమిస్తారనే చర్చ జనసేనలో జరుగుతోంది. **డీసీఎంఎస్ చైర్మన్ ఎవరో..** డీసీసీబీ చైర్మన్ కుర్చీ జనసేనకు ఇచ్చేసిన నేప థ్యంలో డీసీఎంఎస్ చైర్మన్ పదవిని టీడీపీ తీసుకోవాల్సి ఉంది. దీంతో ఈ పదవికి టీడీపీ నుంచి ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తిగా మారింది. వాస్తవానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో డీసీసీబీ చైర్మన్ జనసేన, డీసీఎంఎస్ చైర్మన్ టీడీపీ తీసుకోవాలనే నిర్ణయం జరగ దంతో ఉమ్మడి తూర్పులో డీసీసీబీ చైర్మన్ టీడీ పీ, డీసీఎంఎస్ చైర్మన్ జనసేన నుంచి ఎం పిక చేయాల్సి ఉంది. కానీ ఆఖర్లో అన్నీ మార దంతో ఇప్పుడు టీడీపీ ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌ను ఎంపిక చేయాల్సి ఉంది.దీంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియో జకవర్గానికి చెందిన ఇద్దరు పార్టీ సీనియర్ నేతల పేర్లను అధిష్టానం పరిశీలిస్తోంది.వీరిలో పెచ్చెట్టి చంద్రమౌళి,పెచ్చెట్టి విజయలక్ష్మి ఉన్న ట్టు తెలిసింది.చంద్రమౌళి పార్టీ రాష్ట్ర కార్య దర్శి కాగా,విజయలక్ష్మి కోనసీమ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలిగా ఉన్నారు.డీసీసీబీ చైర్మ న్,డీసీఎంఎస్ చైర్మన్ పేర్లను రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం



మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించి, రాష్ట్రంలోని కార్మికులు, అభివృద్ధి ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అత్యధికంగా అసంఘటిత కార్మికులే ఉన్నారని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వారు అనేక కష్టనష్టాలను గురయ్యారని అన్నారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి తోడుగా నాలా చట్టాన్ని కూడా రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ఆరోగ్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరులలో వంద పడకల సామర్థ్యంతో ప్రత్యేక ఆసుపత్రులను నిర్మిస్తున్నామని వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. ఆ భూములను అభివృద్ధి చేసి, కొంత భాగాన్ని తిరిగి రైతులకే ఇవ్వడం ద్వారా వారిని కోటీశ్వరులను చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో భూముల విలువ గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, మొత్తం 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతామని చంద్రబాబు తెలిపారు. అయితే, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని ఆయన పరోక్షంగా వైసీపీని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

## ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు




**అనంతపురం అర్బన్ మే 1 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం పట్టణంలోని కల్పనా జోషి కాలనీలో మే డే దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ. ప్రపంచంలో అనేక వ్యవస్థలు పోరాటంగా కార్మికులపై ఆధారపడి ఉన్నాయని, కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసిందన్నారు. కార్యక్రమంలో పలువురు ఏ. ఐ. ఎస్. ఎఫ్ ప్రధాన నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వైద్య విద్యార్థులు మృతి




**అనంతపురం జిల్లా మే 1 పల్లె వెలుగు ప్రతినిధి** నెల్లూరు జిల్లాలో బుధవారం కారు ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటనలో ఓ వ్యక్తి, ఇద్దరు వైద్య విద్యార్థులు మృతి చెందగా ఇందులో ఇద్దరు ఉమ్మడి అనంత జిల్లా వైద్య విద్యార్థులు మరణించారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నే కొత్తపల్లి మండలం వెంకటాంపల్లి తండాకు చెందిన రవినాయక్ కుమారుడు అభిషేక్ రాజ్, ధర్మవరం పట్టణానికి చెందిన కేశవనాయక్, బొజ్జమ్మ దంపతుల కుమారుడు నరేష్ నాయక్ మృతి చెందారు. స్నేహితుడి సోదరి నిశ్చితార్థ వేడుకకు హాజరై వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

## సిహెచ్ల సమస్యలు పరిష్కరించాలంటూ ర్యాలీ




**అనంతపురం అర్బన్ మే 1 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురంలోని డీఎంహెచ్ ఆఫీస్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు గురువారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆరేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి రెగ్యులర్ చేయాలన్నారు, ఎన్.హెచ్.ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేపట్టాలన్నారు, ఈపీఎఫ్‌ను పునరుద్ధరించాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలు క్రమబద్ధీకరణ చేయాలన్నారు.

## కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్ విడుదల :జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం జిల్లా మే 1 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా కలెక్టరేట్లో కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆవిష్కరించారు. సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ %c% వార్డు స్థాయిలో కిషోరి బాలికల సాధికారత కోసం రూపొందించారన్నారు. బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణపై వివరించాలని ఐ సి డి ఎస్ పీ డి నాగమణికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## అమరావతికి తరలి వెళ్లిన కూటమి నాయకులు




**ఉమ్మడి అనంతపురం జిల్లా మే 1 పల్లె వెలుగు ప్రతినిధి** అమరావతి రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శుక్రవారం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు సుమారు 500 మంది విజయవాడకు బయలుదేరి వెళ్లారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విజయవాడలో గురువారం మంత్రులతో కలిసి ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షించారు. నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి భారీగా కూటమి నాయకులు, కార్యకర్తలు 30 బస్సుల్లో అమరావతికి తరలి వెళ్లారు.

## 94. 5 శాతం పెన్షన్లు పంపిణీ చేసిన అధికారులు




**ధర్మవరం సత్యసాయి పల్లె వెలుగు** ధర్మవరం పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 94. 5 శాతం పంపిణీ చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 18, 001 పెన్షన్లు కు గాను 17, 000 పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈరోజు పెన్షన్లు అందని వారికి రేపు, ఎల్లుండి కూడా పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు

## ఏపీ ఆశా వర్కర్స్ ఆందోళన



**అనంతపురం అర్బన్ మే 1 పల్లె వెలుగు ప్రతినిధి** కార్మిక దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లాలోని డి యం హె ఒ ఆఫీస్ దగ్గర ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నిరసన తెలిపింది. ఆశా జిల్లా ప్రధాన కార్యదర్శి టి నాగవేణి మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలకు సంబంధించిన జీవో లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మే 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని ఆశా వర్కర్లందరూ పాల్గొనాలన్నారు

# మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమించాలి



నంద్యాల ప్రతినిధి. మే 01 పల్లె వెలుగు ):అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టియు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని మీనాక్షి సెంటర్ నందు ప్రగతిశీల ఆటోకార్మిక సంఘం అరుణ పతాకాన్ని ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప ఆవిష్కరించారు.అనంతరం ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ చౌడప్పలు మాట్లాడుతూ దీరికాలం పోరాటాలు చేసి అమరులు తమ రక్త తర్పణం ద్వారా సాధించిన కార్మిక చట్టాలను నేడు కేంద్రంలోని పాసిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.పరిశ్రమల యజమానులకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ మరియు విదేశీ బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ లాభాల బాటలో పయనించే ప్రభుత్వ రంగ పరిశ్రమలను బ్యాంకింగ్ ఎల్ఐసి విమానయాన బొగ్గు గనులు రైల్వేలను చివరికి రక్షణ రంగా పరిశ్రమలను కారు చౌకగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ శక్తులకు అమ్మి వేస్తుందని దీన్ని కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారునరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే పోరాట సూర్తితో ఉద్యమించాలని పై నాయకులు పిలుపునిచ్చారు .సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం ప్రతి కార్మికుడికి 26 వేల రూపాయలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ మరియు స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని అలాగే ఆటో మోటార్ వాహన కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో కూటమి నాయకులు ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే



అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్దరించి పెండింగ్ లో ఉన్న క్లైములను పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ఏ రాంబాబు అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ ఐఎఫ్ టి యు నంద్యాల డివిజన్ నాయకులు డి ఫరూక్ యాకూబ్ ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం నాయకులు రాజు వెంకటేశ్వర్లు సాయికుమార్ సురేష్ అలాగే ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పటాన్ కాజా మియా రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థులకు పారితోషకం.



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సామాజిక వర్గానికి చెంది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పారితోషకం బహుమతులు అందజేస్తారని కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె పాపారాయుడు తెలిపారు. ఈ అకాడమిక్ సంవత్సరము (2024-2025) నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ రెండు సంవత్సరముల పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం వారు ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు వారు తెలిపారు. 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు 500 కు పైగా, ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులు 550 పైన అలాగే ఇంటర్మీడియట్ రెండు సంవత్సరములు ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు 850 మార్కులు ,ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 900 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతిభా పురస్కారాలకు అర్హులైన విద్యార్థులు తమ మార్కుల మెమోను, అలాగే కులం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని ఈనెల 5వ తేదీ లోపల 9440756199::9032741194:: ఈ వాట్సాప్ నెంబర్లకు పంపగలరని అయిన తెలిపారు. మెరిట్ సాధించే విద్యార్థులకు ఇలాంటి ప్రతిభ పురస్కారాలు అందజేయడంతో విద్యార్థులలో ఉత్సాహం కలిగి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారని ఆయన తెలిపారు. ఈ ప్రతిభా పురస్కారాలు, పారితోషకాలు అర్హులైన విద్యార్థులకు అందజేయుటకు అందరికీ ఆమోదయోగ్యమైన ఒక తేదీ ఖరారు చేసి ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేస్తారని ఆయన తెలిపారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల్ని కాపాడుకుందాం





## సిపిఎం ,సిఐటియు

కొత్తపల్లి పల్లె వెలుగు కార్మికుల యొక్క శ్రమను పెట్టుబడిదారులు దూచిపెట్టడానికి తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించి కార్మికుల హక్కులను కాపాడుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు సిఐటియు నాయకులు పి శేఖర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు హరిత ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్ అన్నారు గురువారం కొత్తపల్లిమండల కేంద్రంలో సిఐటియు జెండాను సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు సింగరాజు పల్లి గ్రామంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా పి శేఖర్ శివపురం గ్రామంలో సిపిఎం పార్టీ జెండాను పి సత్యరాజ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 లో చికాగోనగరంలో 8 గంటల పని కొరకు జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలర్పించారు ఆ పోరాట స్ఫూర్తితో ప్రపంచంలోనే అనేక దేశాలలో కార్మికులు ఉవ్వెత్తున ఉద్యమించి ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్నారు మనదేశంలో కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించిన హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుంది కార్మికులు సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా, 8 గంటల పని విధానానికి తూట్లు పొడు స్తుంది కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి 44 కార్మిక చట్టాలనుమార్చి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకువచ్చింది అంగన్వాడీలు ఆశ జన భోజన పథకం లాంటివి స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు కావడం లేదు ఉద్యోగ భద్రత కోల్పోతరజీయ వేధింపులకు గురవుతున్నారు ఆటో హమాలి రవాణా రంగాల కార్మికులకు అసంఘటితంగా కార్మికులకు ఉపాధి లేక అభద్రతాభావంలో జీవిస్తున్నారు రైతులు గిట్టుబాటు ధరలు లేవు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం అమలు కావడం లేదు ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజల ఆదాయాలు తగ్గిపోయి ప్రజల జీవితం అస్తవ్యస్తంగా తయారవుతుంది ఇలాంటి తరుణంలో నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని కనీస వేతనాల చట్టం అమలు చేయాలని రైతులకు కనీసం మద్దతు చట్టం అమలు చేయాలని కార్మికులు కర్షకులు ఉద్యోగులు మేడే సూర్తితో ఐక్యంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం దాసు దేవకుమార్ జి దాసు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి లక్ష్మీదేవి ధనలక్ష్మి వెంకట్ లక్ష్మి హమాలి యూనియన్ నాయకులు ఎన్ ప్రసాద్ గోపాల్ వీఆర్ఏ సంఘం నాయకులు వీఆర్ఏ సంఘం నాయకులు కలాం మియా సావ్ వివోఏ సంఘం నాయకులు అబ్దుల్ రెహ్మాన్ సాంబశివుడు ఆటో యూనియన్ నాయకులు వెంకట్ నాయక్ గ్రీన్ అంబాసిడర్స్ నాయకులు రాజారావు రవి క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు

# వీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డి గృహ నిర్బంధాన్ని ఖండిస్తున్నాం

**-జ.లక్ష్మీ నరసింహ యాదవ్**



నంద్యాల ప్రతినిధి. మే 01 . పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డిని గన్నవరం, విజయవాడలోని ఆమె నివాసంలో గృహనిర్బంధం చేయడం తీరని దుష్పర్యగా భావిస్తున్నాను.ప్రజాస్వామ్యాన్ని అవమానించే ఈ చర్యను కూటమి ప్రభుత్వం పిరికిపంద చర్య లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు.ఒక మహిళా నేతను నేరస్తురాలిలా ముట్టడి చేసి గృహ నిర్బంధంలో పెట్టడం స్వేచ్ఛాహక్కులకు విఘాతం కలిగించే చర్య. ఇది నేడు ఒక మహిళా నేతపై అయితే, రేపు రాష్ట్రంలో ప్రజల గొంతు వినిపించే ప్రతి ఒక్కరిపై జరిగే ప్రమాదాన్ని సూచిస్తోంది. పోయిన వైసీపీ ప్రభుత్వంలో ఇలానే నిర్బంధాలు చేశారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇలానే ఉంది. 2015లో ఉద్దండరాయునిపాలెం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసిన ప్రాంతంలో మళ్లీ 2025 మే 2న భూమిపూజ చేయడమంటే, గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎలాంటి స్పష్టత లేకుండా కేంద్ర ప్రభుత్వం మోసపూరిత ధోరణిని తేటతెల్లం చేస్తోంది. మూడు రాజధానుల నాటకంతో ప్రజల్లో అయోమయం రేపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తోడు, ఇప్పుడు ఎన్డీఏ కూటమి కూడా రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను దుర్వినియోగం చేస్తోంది.భాజపా, తెలుగుదేశం, జనసేన పార్టీలు స్వలాభం కోసం స్వేచ్ఛాభావాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తుండగా, పవన్ కళ్యాణ్ గారు కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవాలు మరియు అనుచితమైనవిగా ఖండిస్తున్నాను. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీని కించపరిచే వ్యాఖ్యలు వాస్తవాలను విస్మరించే రాజకీయ చర్యలే అని నిర్వేశిస్తున్నాను.ప్రజలకు హామీ ఇచ్చిన "సూపర్ సిక్స్" పథకాల అమలులో విఫలమైన ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. శాంతి, అభివృద్ధి, లౌకికత %--% ఇవే కాంగ్రెస్ పాలనకు లక్షణాలు. నేడు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఈ ప్రభుత్వం ముందు ప్రతి బాధ్యత గల పౌరుడు నిలదీయాలి.బిజెపి రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చి రాయలసీమలో రెండో రాజధాని ఏర్పాటు చేస్తామని చెప్పారు మరియు డిక్లరేషన్ ఏమైంది .రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ కింద 24500 కోట్లు వచ్చి ఉంటే వెనుకబడిన జిల్లాలలో సాగు తాగునీరుకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసుకునేవారు మరి వీటి కారణం బిజెపి ప్రభుత్వం కాదా అని లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రశ్నించారు.

# ఆర్థిక కష్టం ఉన్నా అర్హుల ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ పంపిణీ





**-శ్రమజీవులందరికి 139 వ మేడే దినోత్సవ శుభాకాంక్షలు**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. మే 01 పల్లె వెలుగు):రాష్ట్రంలో ఆర్థిక కష్టం ఉన్నా ప్రతి నెల ఒకటవ తేదీననే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీకి అవసరమైన నిధులు విడుదల చేస్తున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి, పెన్షన్ పథకం ఆద్యుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మతో కలిసి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసి, మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అలాగే ప్యాపిలి నియోజకవర్గం కల్లూరు మండలం తడకనపల్లెలో జనసేన, బి జె పి నాయకులతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అర్హుల ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల లా ప్రతి నెల 1 వ తేదీన అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు అధికారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తూ వారికి ఆర్థిక భరోసా అందిస్తున్నారని వివరించారు. వృద్ధులు, వితంతు, ఒంటి మహిళలు, గీత, నేత, డప్పు కళాకారులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక రోగులకు కూడా పెన్షన్ అందిస్తూ మీకు మేమున్నాం, ఇది మన మంచి ప్రభుత్వం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. అవసరమైన అన్ని గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు శుద్ధిచేసిన మంచి నీరు అందిస్తానని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.

# మే డే వేడుకలు టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో





ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే : 1 కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర %చిఖఖ% జెండా ఎగరేసి కేక్ కట్ చేసి "మేడే" వేడుకల్లో కార్మికులు, %ఙఖ% నాయకులు %చిఖఖ% ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల భార్గవ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య టిడిపి పట్టణ అధ్యక్షులు %ఙఒ% సుధాకర్ రెడ్డి పాల్గొని రాష్ట్రంలో కార్మికుల సంక్షేమము అభివృద్ధి ప్రయోజనాలు జరిగినాయి అంటే ఒక తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు కమల్, పోసా భాస్కర్, మీగడ చంద్ర, జిలాన్, మాజీ కౌన్సిలర్లు కామిశెట్టి బాబు, గంజికుంట ఆంజనేయులు, గంటా వెంకటేశ్వర్లు, చెన్నయ్య, %చిఖఖ% జిల్లా అధికార ప్రతినిధి దేశం రెడ్డి రిటైర్డ్ ఎస్ఐ శంకరయ్య కార్మిక నాయకులు హుస్సేన్ సాహెబ్ గారు అబ్దుల్ కలాం మైనార్టీ నాయకులు బాబా బీటెక్ బాషా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆటో యూనియన్ నాయకులు సుబ్బారాయుడు రహమాన్ పాల్గొన్నారు

# మే డే అమరవీరుల సూర్తితో ముందుకు కదులుదాం ఆర్ సి పి ఐ

కడప ఇన్చార్జి పల్లె వెలుగు ప్రతినిధి మే : 1 భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ పిలుపు కడప జిల్లా %=ఙా×% కార్యదర్శి గుజ్జల రమణయ్య గారు మేడే సందర్భంగా జండా ను ఎగరవేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ కడప పట్టణంలో రవీంద్ర నగర్ ఆటో స్టాండ్ వద్ద ఉన్నటువంటి కార్మికులందరికీ విప్లవాభివందనాలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. అమెరికా చికాగో నగరంలో కార్మికులు 1886లో మే ఒకటవ తేదీన 8 గంటల పని దినాల కోసం పోరాడుతూ హే మార్కెట్ వద్ద సమావేశమై తమ రక్తాన్ని ఎర్రజెండాగా ఎగరేసి విజయం సాధించారో దాన్నే 139 సంవత్సరాలుగా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మన దేశంలో పోరాడుతూ ఒక్కొక్కటిగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్స్ గా కుదించింది కార్మిక హక్కులను తీయడంతో కార్మిక వ్యతిరేక పాలన దేశంలో మొదలైంది, వారు తెలిపారు.ప్రపంచ పెట్టుబడిదారీ విధానం ఎల్లప్పుడూ దోపిడీ నే కోరుకుంటుంది తక్కువ వేతనాలకి వెట్టి చాకిరి చేయించుకునే విధానంతోనే వారి వ్యవస్థ ముందుకు పోతుంది దీనికి అధికారంలో ఉన్నటువంటి బూర్జువ పార్టీలు ఎల్లప్పుడూ కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్నాయి, దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు నియామకాలు నెమ్మదిగా నిలిపివేస్తూ వాటి స్థానంలో ఔట్సోర్సింగ్ విధానాన్ని ముందుకు తీసుకువచ్చి కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక హక్కులను అనిచివేస్తున్నాయి, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ ఇంతటితో ఆగకుండా వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయాలని కుటిలత్వాన్ని ప్రదర్శిస్తూ నల్ల రైతు చట్టాలను ప్రవేశపెట్టడానికి సతవిధాలా ప్రయత్నిస్తున్నాయి,ఇదిలా ఉండగా కార్పొరేట్ సంస్థలు పెట్టుబడిదారీ యాజమాన్యాలు రాజకీయ నాయకులు రోజురోజుకు అపర కుబేరులుగా మారుతున్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ పెట్టుబడిదారీ విధానాన్ని సర వేగంగా ముందుకు తీసుకొస్తున్న తరుణంలో బడా కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల ప్రజాధనాన్ని రాయితీల రూపంలో ఇస్తూ, వీటి భారాన్ని పన్నుల రూపంలో సామాన్య ప్రజలపై వేస్తుంది దీని ఫలితంగా పెట్రోల్ డీజిల్, మందులు, ఆహార ధాన్యాలు అత్యవసర నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై వీటి ప్రభావం పడుతుంది. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రజా హక్కులను కాలరాస్తూ ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం మరియు ఎన్కౌంటర్ల పేరుతో దేశ పౌరుల్ని అంతమొందించి తమ దోపిడీని కొనసాగిస్తున్నాయి. ఈ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రజలకు మేలు చేయలేదని అర్థమవుతుంది, కార్మికులు, రైతులు, ఇతర శ్రామిక వర్గాలు కలిసి సోషలిస్ట్ విప్లవాన్ని జయప్రదం చేసినప్పుడే, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చివేసి దాని స్థానంలో సోషలిస్ట్ సామ్రాజ్యాన్ని నిర్మించినప్పుడు కార్మికులు రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగిపోయి సమ సమాజాన్ని స్థాపించగలుగుతాం. ఈ సందర్భంగా వారు తెలిపారు రాబోయే కాలంలో భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని తెలియజే శారు ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగరాజు , నాయకులు బ్రహ్మయ్య, హనుమంతు, ఆసిఫ్, పాల్గొన్నారు



## ఏఐటీయూసి ఆధ్వర్యంలో కోసిగిలో 139వ మేడే వేడుకలు



**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** ఈరోజు కోసిగి మండల కేంద్రమైన సీపీఐ ఆవరణంలో ఏఐటీయూసీ జెండాను కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య చేతుల మీదుగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ మరియు తిమ్మయ్య మాట్లాడుతూ మే 1, 1886న యునైటెడ్ స్టేట్స్ అంతటా సుమారు 4,00,000 మంది కార్మికులు ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాటాలు, సమ్మెలు నిర్వయించారు. చికాగోలో, పోలీస్ అధికారులపై బాంబు విసిరినప్పుడు శాంతియుత నిరసన హింసగా మారింది. దీని ఫలితంగా అధికారులు, పౌరులు ఇద్దరు మరణించారు. ఈ విషద సంఘటన కార్మికుల హక్కులకు శక్తీవంతమైన సంగిభావన్నీ రికేంత్తించింది. 1889లో స్పెషలిస్ట్ గ్రూపులో ట్రెండ్ యూనియన్ల ప్రపంచ సమైక్య మే1ని కార్మికులను గౌరవించడానికి హై మార్కెట్ సంఘటనలను స్మరించుకోవడాని ఒక రోజు మేడేని ప్రకటించింది. అప్పటి నుంచి మే దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓంకార స్వామి, ముక్కప్ప, రాజు, వీరేష్, సిద్దప్ప, ఈరారెడ్డి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఏ దిక్కు లేని అనాధ రాజేశ్వరి అంత్యక్రియలు నిర్వహించిన ఆ నలుగురు స్వచ్చంద సేవా సంస్థ.

### అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ



**బేతంచెర్ల మే, 1 పల్లె వెలుగు).** జమ్మలమడుగు నుంచి వచ్చి బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం పక్క సందులో బాడుగకు ఉండి,బజ్జీలు వేసుకుంటూ రాజేశ్వరి ( వయస్సు 55 సం.లు) వేదావతి కలిసి జీవనం సాగించేవారు.ఆలూరు రాజేశ్వరి,వేదవతి గత రాత్రి రాజేశ్వరి అనారోగ్యంతో మ ృతి చెందింది.వేదవతి వికలాంగురాలు కావడంతో, చనిపోయిన రాజేశ్వరి మ ృతదేహానికి, అంత్యక్రియలు నిర్వహించమని,ఆ నలుగురు స్వఛరేద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు భాషా ను వేదవతి కోరింది.ఆ నాలుగు స్వచ్చంద సేవా సంస్థ వారు పోలీసు వారికి విషయం తెలిపి,స్వఛరేద సేవా సంస్థ సభ్య బ ృందంతో హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేబీవుల విక్రమ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోఖియాబి ఉరుసు సందర్భంగా విష్ణ ఆసుపత్రి వారి ఉచిత ప్రధమ చికిత్స కేంద్రం.



**పల్లె వెలుగు వెలుగోడు :** ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి, అనారోగ్యానికి, చిన్నచిన్న గాయాలకు, సాధారణ శరీర రుగ్మతలకు, నిపుణుల వైద్యం అంది వరకు తాత్కాలికంగా ఉపయుక్తకరమైన వైద్య విధానాన్ని అందించే ప్రథమ చికిత్స కేంద్రం అవసరం ఉందన్నారు. వెలుగోడు పట్టణంలోని రోఖియాబి దర్గా ఆవరణలో ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉస్మానియా ముస్లిం అంజుమన్ కమిటీ సహకారంతో నంద్యాల విష? ఆసుపత్రి యజమాన్యం ఆర్థోపెడిక్ డాక్టర్ వికాస్, కంటి వైద్యానిపుణులు డాక్టర్ క ృష? సాహితి, అంజుమన్ అధ్యక్షులు మోమిన్ రసూల్, ఉపాధ్యక్షులు టైలర్ సయ్యద్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీలుల్లా ఖాన్ ఉచిత ప్రధమ చికిత్స కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల మూడో తేదీ వరకు రోఖియాబి దర్గాకు వచ్చే భక్తులకు, ప్రజలకు విష? హాస్పిటల్ వారి ఉచిత ప్రథమ చికిత్స కేంద్రం అందుబాటులో ఉంటుందని అన్నారు. అలాగే ప్రతి శనివారం నంద్యాల లో ఉన్న విష? ఆస్పత్రిలో ఉచిత ఓపి ఉంటుందని ఈ అవకాశాన్ని నంద్యాల జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష? ఆసుపత్రి జనరల్ మేనేజర్ కరీం, బ్లూమ్ ఫ్యాషన్స్ యజమాని, విలేఖరి సయ్యద్ ముస్తాక్ అహ్మద్, గౌండ మహమ్మద్ రఫీ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితమే ఒక గణితం..



**మద్రిపాడు మే 01 పల్లె వెలుగు :** మనిషి ప్రతిరోజు నిద్రలేచినప్పటినుండి పడుకునే వరకు చేసే ప్రతి పనిలో గణితం అంతరాగేమై ఉంటుందని విద్యార్థులు బాల్యం నుండే గణితం పై మక్కువ పెంచుకోవాలని గణితంలో చతుర్విధ ప్రక్రియలు ఎక్కాలు నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదుగుతారని మద్రిపాడు గ్రంథాలయ ఇంచార్జ్ డి నారాయణరావు అభిప్రాయపడ్డారు. వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఉదయం యధావిధిగా విద్యార్థుల చేత తెలుగు కథలు పుస్తకాల పఠనం చేయించి తదుపరి వేగంగా తక్కువ సమయంలో గణిత ప్రక్రియలు చేసే వేదిక్ మ్యాథ్స్ పై ఉదాహరణలతో శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం చిత్రలేఖనం, కొన్ని వ్యాయామాలు, ప్రాక్టీస్ చేయించడం జరిగింది.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే 139 వ దినోత్సవం...

### 8 గంటల పనిని కాపాడుకోవడం నాలుగు లేబర్ కోడ్ల రద్దు నేటి 'మేడే' కర్తవ్యం:సీఐటీయూ పిలుపు...



**పల్లె వెలుగు వెలుగోడు:** పట్టణంలోని 9 సెంటర్లలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు సిపిఎం పార్టీ వెలుగోడు శాఖ కార్యదర్శి మహమ్మద్ రఫీ సిఐటియు వెలుగోడు మండల అధ్యక్షులు వి నాగమోహన్ పాల్గొని జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 8 గంటల పనికై పోరాడి అమరులైన వారి సూర్తిని కొనసాగించడానికి దీక్షా దినంగా నిర్వహించుకునే 'మేడే'కి ఈ దఫా ప్రత్యేకత ఉంది. ఏ పని గంటల కోసం బలిదానాలు జరిగాయో, ఎందుకోసం ప్రపంచమంతా అట్టుడికిపోయిందో... తిరిగి నాటి పరిస్థితులను మన దేశంలో స ృష్టించ పూనుకున్నారు పాలకులు. 8 గంటల పని విధానం రద్దుచేసి రోజుకు 12 గంటల నుంచి 15 గంటల పనిని చట్టబద్ధం చేసింది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం. అందులో భాగమే కార్మిక చట్టాలను హరించి లేబర్ కోడ్ల అమలు, ఈ ఏడాది నుంచి అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకుంటుంది. దేశ అభివ ృద్ధి కొరకు ప్రధాని మోడీ వారానికి 100 గంటలు పని చేస్తున్నారని ప్రధాని మోదీలా కాకపోయినా దేశంలోని కార్మిక వర్గం వారానికి 90 గంటలు పనిచేయాలని పిలుపునిచ్చిన మహాత్ములు ఈ దేశంలో తయారయ్యారు. రోజుకు 12 నుంచి 15 గంటలు పని చేస్తే మన ఆర్థిక వ్యవస్థ పది లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని కొందరు వ్యాపారవేత్తలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు. పెంచాల్సిన పని గంటల గురించి గతంలో ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం చర్చకు తెర తీశారు. ఉద్యోగులు ఆదివారంతో సహా వారానికి 90 గంటలు పని చేయాలని ఆయన సూచించారు. ఎంతసేపు మీరు మీ భార్యలను చూస్తూ ఇంట్లో కూర్చుంటారు. శని ఆదివారాల్లో కూడా తాను పని చేస్తున్నానని, ఉద్యోగుల చేత పనిని చేయించలేక పోయినందుకు విచారిస్తున్నానని, ఆదివారాలు కూడా పనిచేస్తే సంతోషిస్తానని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా ఈ దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ల ను తీసుకొని వచ్చారు. కార్మిక వర్గం మేడేసూర్తితో నాలుగు లేబర్ కోడ్లు రద్దుకు పోరాటం చేయాలి. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్న కొత్త పరిశ్రమలు తీసుకురావడం గాని కొత్తగా ఉద్యోగాలు స ృష్టించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోలేదు. దేశంలో ఉన్న లక్షలాది పరిశ్రమలు మూసివేసి ప్రచ్ఛన్న నిరుద్యోగానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకుంటుంది. కార్మిక హక్కులను కాలరాశి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుంది. 8 గంటల పనిని రద్దు చేయడం కార్మిక చట్టాలను రద్దు చేయడం నిరుద్యోగ సమస్యను పరిష్కరించకపోవడం ఈ దేశంలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించకుండా ఉద్యోగ భద్రత లేకుండా యజమానుల పారిశ్రామికవేత్తల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి జీవించే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. ఈ విధానాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం సంఘటితమై మేడే సూర్తితో మరింత పదునైన పోరాటాలకు శ్రీకారం చుట్టాలి. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వాలు ఎన్నికల సందరరేగా కార్మికులు ఉద్యోగుల గురించి మాట్లాడతారు ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తున్నారు. ఈ దేశంలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులు ప్రవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజనం వివిధ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు ఏళ్ల తరబడి తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న పని భారం మోపుతూ రోజుకు 10 గంటల నుంచి 12:00 పని చేయిస్తూ వారిని నయా బానిసలుగా చూస్తున్నారు. కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు రాయితీ ఇస్తూ వారి సంక్షేమం కోసం పాలకులు పనిచేస్తున్నారు. కష్టజీవులు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటితరంగా కార్మికులు వారి సంక్షేమం ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదు. దేశంలో కులాల పేరు మీద మతాల పేరు మీద విచ్చినాలు చేస్తూ అధికారం కోసం ఆరాటపడుతున్నారు. ప్రజా సంక్షేమ పట్ల గౌరవం గాని ఈ ప్రభుత్వాలకు లేవు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ఏ ఒక్కటి అమలుకు పూను కోవడం లేదు. వాగ్దానాలు కోటలుదాటుతున్నాయి అమలు గడప దాటడం లేదు మేడే సూర్తితో కార్మిక వర్గం ఎనిమిది గంటల పని విధానం అమలు కోసం నాలుగు లేబర్ కోట్ల రద్దు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల సిఐటియు నాయకులు వెంకటయ్య కిషోర్ ఎర్ర భాష ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వలి జాకీర్ చెన్నయ్య సుబ్రహ్మణ్యం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జాన్ వీరాంజనేయులు రైస్ మిల్ కార్మికులు మనోహర్ విజయుడు 200 మంది కార్మికులు ఈ మేడే ఉత్సవంలో పాల్గొన్నారు



## ఆధికృత డీలర్లకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం. ఏడి ఏవో ...



**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం స్థానిక రైతు సేవా కేంద్రం నందు మండల అధిక ృత డీలర్లకు ఏడి ఆంజనేయ మరియు ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో విత్తన పురుగుమందుల మరియు ఎరువుల నియంత్రణ చట్టాలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు మాత్రమే అమ్మకాలు జరపాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా బ్యాచ్ నెంబరు ఎక్స్పైరీ డేట్ కంపెనీ పేరు నమోదు చేసిన బిల్లులను ఇవ్వాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్లు బిల్ పుస్తకాలను చట్టబద్ధంగా నిర్వహించాలని, నకిలీ లేదా లూజ్ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని డీలర్లను హెచ్చరించారు. అలాగే రైతులకు కూడా తప్పనిసరిగా విత్తనాలను ఆధిక్యత డీలర్ల వద్ద మాత్రమే కొనాలని, బ్యాచ్ నెంబర్ తో కూడిన రసీదులను పొంది పంట కాలం పూర్తి వరకు జాగ్రత్త భద్రపరచుకోవాలని రైతులను కోరారు. లైసెన్స్ వివరాలను ఓఎల్ఎంఎస్ సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి మండల అధిక ృత డీలర్లు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వై ఎస్ షర్మిలా రెడ్డి గారికి హౌస్ అరెస్ట్ చేయడం హేయమైన చర్య

- ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా




**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే : 1** ఈ హౌస్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. పదేళ్ల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు శంకుస్థాపన చేసిన ప్రాంతానికి వెళ్ళి ప్రశ్నించాలి అనుకుంటే హౌస్ అరెస్ట్ చేసి వెళ్లకూడదని ఆంక్షలు విధించారు పోలీసులు. విజయవాడ పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతుంటే బీజేపీ కార్యకర్తలు వచ్చి దాడి చేయడం వారి వైఫల్యానికి నిదర్శనం. గడిచిన పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చేదేంటి? చేసిందేంటి? 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు చేసింది ఏమి లేదు. కేవలం గ్రాఫిక్స్ కె పరిమితమయ్యారు. 2019 నుంచి 2024 వరకు జగన్ మూడు రాజధానులని మూడు ముక్కల ఆట ఆడారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆంధ్ర రాష్ట్రాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు టీడీపీ వైకాపా పార్టీలు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పుస్తామంటే సంబర పడుతున్న మన రాష్ట్ర ప్రభుత్వం. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల మీద అప్పుల భారం వేయద్దు. మనకు కావలసింది రుణాలు కాదు.. మనకు మన హక్కులు కావాలి.. కావలసింది ప్రత్యేక హోదా మరియు ప్రత్యేక ప్యాకేజ్. ప్రత్యేక హోదా వస్తే ఆంధ్ర రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుంది. తద్వారా అనేక పరిశ్రమలు వస్తాయి లక్షలాది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అటు కేంద్రంలో అయినా ఇటు రాష్ట్రంలో అయినా ప్రజల సమస్యల గురించి ప్రశ్నించి ప్రజల పక్షాన నిలబడేది కేవలం కాంగ్రెస్ పార్టీయే. ప్రొద్దుటూరు ప్రజలు ఆలోచించాలని కోరారు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇరాాన్ బాషా గారు.

## స్వచ్ఛ కడప నిర్మాణంలో భాగంగా జరుగుతున్న మన కడప, స్వఛ్ కడప



**కడప జిల్లా ఇన్చార్జి పల్లె వెలుగు ప్రతినిధి మే : 1** స్వఛ్ కడప నిర్మాణంలో భాగంగా జరుగుతున్న మన కడప – స్వఛ్ కడప కార్యక్రమాన్ని ఈరోజు 27వ డివిజన్లో గౌస్ నగర్ లో నిర్వహించిన ప్రభుత్వ విప్ %ు% కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు %ు% జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి డివిజన్లో నెలకొన్న సమస్యలపై డివిజన్ అంతా కలియ తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం వెంటనే తొలగించాలని, అంటురోగాలు ప్రబలకుండా, దోమల వ్యాప్తి చెందకుండా క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే ప్రజలు కూడా కాలువల్లో మరియు ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, చెత్తను కేవలం చెత్త తరలించే వాహనాలకు మాత్రమే ఇవ్వాలని మన కాలనీని మనమే శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందరరేగా కోరడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు అమలుకు మే డే స్ఫూర్తితో పోరాడాలి






**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** కార్మిక చట్టాలు అమలు కోసం మే డే సూర్తితో పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే లింగన్న కోరారు గురువారం కోసిగిలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ బస్టాండ్ ముందు మరియు వాల్మీకి సర్కిల్ నందు ఎర్ర జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లింగన్న ఎగరవేయడం జరిగింది. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు వందలాది మంది కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు ఈ సందరరేగా సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి కార్మికుల బలిదానంతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి యజమాన్యానికి అనుకూలంగా ఉండే లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందుల గురి చేస్తుందని ఆయన విమర్శించారు ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టేందుకు కార్మికులు ఐక్యంగా మేడే సూర్తితో పోరాడాలని ఆయన కోరారు స్కీం వర్కర్లకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా ఆటోకార్మలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ కు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ పూజారి శ్రీనివాసులు అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎఫ్ సి భారాన్ని లుసమ్మ వరలక్ష్మి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత వెంకటమ్మ ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ మురళి చిన్నన్న వీరేష్ అంజి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు వీరేషు హనుమంతు కెవిపిఎస్ మండల నాయకులు రామకోటి హనుమంతు ప్రకాష్ వందలాదిమంది అంగన్వాడి ఆశ ఆటో భవనిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది

# సిపిఐ ప్రజాసంఘాలలో చేరిన మాజీ విద్యార్థి సంఘం నాయకులు తిరుమల కొండయ్య

**తిరుమల కొండయ్య నాయకత్వంలో 70 మంది విద్యార్థి యువకులు సిపిఐ లో చేరిక**

**పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి యువకులను మోసగిస్తున్నాయి ప్రభుత్వాలపై సమర శంఖం పూరించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి గారి చంద్ర**

బద్వేల్ మే 01 పల్లె వెలుగు : బద్వేల్ పట్టణంలో ని మార్తోమానగర్ నివాసముంటున్న మాజీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బొజ్జ తిరుమల కొండయ్య ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థి యువకులు సిపిఐ చేస్తున్న పోరాటాలను ఆకర్షించి అనుబంధ ప్రజా సంఘాలలో ఈరోజు చేరడం జరిగినది సిపిఐ లో చేరిన వారికి పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం విద్యార్థులను యువకులు మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు కులాల పేరుతో మతాల పేరుతో ప్రాంతీయ విద్వేషాలతో పాలన సాగిస్తున్నారని రాష్ట్రాలలో ఎన్నికలు జరిగినప్పుడు ప్రతిసారి ఏదో ఒక సంఘటన తెరపైకి తీసుకురావటం ఆనవాయితీగా మారిందని




ఆయనకు వంతపడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అభివ ృద్ధి అంటే కేవలం అమరావతి అన్న చందంగా ఉందని అన్ని ప్రాంతాలకు సమగ్ర అభివ ృద్ధి జరగాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని గతంలో అమరావతి శంకుస్థాపనకు వచ్చి చెంబుడు నీళ్లు ముంతెడు మట్టి ఇచ్చిపోయారని తిరిగి రేపు రాష్ట్రంలో పునః ప్రారంభానికి వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే అభివ ృద్ధికి ఆమడ దూరంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధుల పైన నిర్దిష్ట ప్రకటన చేయాలని అదేవిధంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ పైన కూడా మాట్లాడాలని ఆయన కోరారు సిపిఐ లో చేరిన వారిలో గోపాల్ నరసింహ రాఘవ శివ, రాము, క ృష? అఖిల్ బన్నీ ఉన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, పి.వి రమణ, నాగేష్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

అత్తిలి: చీఫ్ మే 1, పల్లె వెలుగు సామాజిక పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా, ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

మే నెల మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద వ ృద్ధాప్య, ఒంటరి మహిళల, దీరెకాలిక వ్యాధిగ్రస్తులు, మానసిక దివ్యాంగులు, తదితరులకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం గురువారం అత్తిలి మండలం అత్తిలి యానాదుల పుంతలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష?, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. యానాదుల పుంతలో దీరెకాలిక వ్యాధిగ్రస్తులు, వ ృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛనుదారుల గ ృహాల వద్దకు నేరుగా వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పింఛన్ల లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల సొమ్ము సక్రమంగా అందుతుందా, ఏ సమయానికి పింఛన్లు ఇస్తున్నారు, పింఛన్లు మీ గ ృహం వద్దనే ఇస్తున్నారా, పింఛన్ల పంపిణీ చేసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా? అంటూ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూసామాజిక భద్రత కింద రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీ తీరుపై లబ్ధిదారులకు ఐవీఆర్ఎస్ కాల్స్ పంపించడం జరుగుతుందని, ఈ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా పింఛను తీసుకోవడంలో ఎదురైన సమస్యలను కూడా నేరుగా తెలపవచ్చన్నారు. పింఛన్ల పంపిణీలో సచివాలయం సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో మే నెలకు 25 రకాల పింఛన్లకు సంబంధించి 2,25,231 మంది పింఛన్దారులకు రూ.96.66



కోట్లు పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. ఈ సందరేలో కాలనీవాసులకు ప్లాస్టిక్ వినియోగంపై అనర్థాలను తెలియజేస్తూ, జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. తొలుత అత్తిలి మండలం మంచిలిలో జిల్లా కలెక్టర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఎంపీడీవో పి.శామ్యూల్, డి ఎల్ డి ఓ ప్రభాకర్, ఈఓపిఆర్డి ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ యు.వెంకటేశ్వర్లు, ఏపీఓ ఎం.బాబ్జి, సెక్రటరీ జి.భాస్కరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, హౌసింగ్ ఎఇ ఎస్.కే.యం షా, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ లో అధికారులు,సిబ్బంది దోపిడి.

**-దోపిడీకి గురవుతున్న రైతన్నలు.**

**-ట్రాక్టర్ కు 50... కాటాకు 15 ఇచ్చుకోవాల్సిందే.**

**-మంచినీరు,వసతి లేక ఇబ్బందులు.**

**-ఒక్క రైతుకు మూడు రోజులకు 3 వేలు ఖర్చు**

**-ఖాళీ సంచులు ఇవ్వక ఇబ్బందులు.**

నంద్యాల ప్రతినిధి. మే 01 . పల్లె వెలుగు ):దేశానికి వెన్నెముక లాంటివారు రైతన్నలు అని ఏ ప్రభుత్వం వచ్చినా పొగడం తప్పా ఆచరణలో శూన్యం అని తెలుస్తోంది.గత కొద్ది రోజులుగా చామ కాల్వ నుంచి సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ వరకు జొన్న రైతుల ట్రాక్టర్లు నిలిచిపోవడంతో ఏమి జరుగుతుందని కె.ఎస్.కే.ప్రతినిధి అక్కడికి చేరుకున్నారు.రైతుల పరిస్థితి,అక్కడ పరిస్థితి దారుణంగా ఉంది.సమస్యలు అడిగితే సమస్యలు చెప్పాలన్నా రైతులు,హమాలీలు భయపడుతున్నారంటే ఎంత బాధలు అనుభవిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.అధికారులు రైతులకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో సమస్య ఉత్పన్నం అవుతుంది.రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జొన్నల కు గిట్టుబాటు ధర కల్పించింది.నంద్యాల పార్లమెంట్ పరిధిలో నంద్యాల, గడివేముల,పాణ్యం,గోస్పాడు ప్రాంతాలకు చెందిన రైతులు తాము పండించిన జొన్నలు సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ కు తరలించడంతో సమస్య మొదలైంది.ఒకసారిగా నాలుగు మండలాల రైతులు రావడంతో హమాలీలు అధిక సంఖ్యలో లేక ఇబ్బందులు పడుతున్నారు.ఒక్క రైతు తమ కష్టాన్ని పంచుకున్నారు.ప్రభుత్వం జొన్న లకు గిట్టుబాటు కల్పించడంతో ట్రాక్టర్లు, లారీలతో తీసుకొచ్చాం అన్నారు.జొన్నలు కాటా వేసి దించడానికి మూడు రోజుల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ట్రాక్టర్ బాడుగ,డ్రైవర్,రైతు బోజనాలు,మంచి నీళ్ల ,మామూళ్ల కు ఒక్కొక్కరికి 3 వేలు ఖర్చు అవుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.గోడౌన్ లోపల మంచినీళ్ళు పట్టుకుంటే సెక్యూరిటీ అరుస్తున్నాడు,మంచినీళ్ళు కూడా డబ్బులు పెట్టి కొనాలి,వేసవి కాలంలో రైతులకు కనీసం భోజనం పెట్టకపోయినా మంచినీళ్ళు పెట్టడం లేదన్నారు.ఎండకు కూర్చునేందుకు కూడా వీలు లేదన్నారు.రాత్రి మా బాధ పగవాడికి కూడా వద్దన్నారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకొక్క




వాహనానికి సెక్యూరిటీ సిబ్బందికి 50 ఇస్తున్నామని,కాటా కు 15 రూపాయలు ఇస్తున్నామని ఆరోపించారు.రైతు పేరు,విడియో తీసుకుందామని అడిగితే వద్దు నాయనో పేర్లు,విడియో ల్లో పడితే మాకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందని కంట తడి పెట్టుకోవడం విశేషం.దూరంగా పోయి ఎండలో నీళ్ళు తెచ్చుకోలేక బయట చేతులు కడుక్కునే ట్యాంక్ ల వద్ద కొందరు రైతులు నీళ్ళు తాగడం దారుణం.ఆ ట్యాంక్ ల చుట్టూ చూస్తే దారుణం.ప్రతి మూడో శనివారం ఇక్కడ క్లీన్ అండ్ గ్రీన్ చేస్తున్నట్టు కనిపించడం లేదు.ప్రభుత్వ ఆశయాలు కొన్ని కార్యాలయాల్లో నేటికీ జరగడం లేదని తెలుస్తోంది.రైతన్నల నోట అపర దాన కరు?డు దివంగత పార్లమెంట్ సభ్యులు ఎస్. పి. వై.రెడ్డి ఉంటే భోజనం,మజ్జిగ,మంచినీళ్ళు అందించారని ఆయనను గుర్తుతెచ్చుకున్నారు.రైతుల నుంచి దోపిడి అరికట్టాలని,మంచినీటి సౌకర్యం కల్పించాలని,హమాలీలు ఎక్కువ మందిని ఏర్పాటుచేయాలని రైతులు డిమాండ్ చేశారు.దయగల ధర్మాత్ములు రైతులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తారని ఆశిద్దాం.

# జొన్న రైతుల సమస్యలు పరిష్కరిస్తాం.

**-హమాలిల కొరత నివారిస్తాం.**

**-గోస్పాడు,పాణ్యం,గడివేముల రైతులు సోమవారం నుంచి జొన్నలు తీసుకొని రండి.**

**-సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ ను ఆకస్మికంగా తనిఖీ**

**-ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.**

నంద్యాల ప్రతినిధి. మే 01 . పల్లె వెలుగు ):రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలను ద ృష్టిలో పెట్టుకొని జొన్నలకు మద్దతు ధర కల్పించడంతో రైతులకు ఎదురవుతుతున్న సమస్యలు పరిష్కరిస్తామని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు.రైల్వే స్టేషన్ సమీపంలోని సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులు పలు సమస్యలు ఆయన ద ృష్టికి తీసుకొచ్చారు.మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి




సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ ను ఆకస్మికంగా తనిఖీ లో అధికారులు ఎవరు లేకపోవడం విశేషం.మే డే రోజున హమాలీలు వచ్చిన అధికారులు లేకపోవడం గమనార్హం.ఈ సందరరేగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ద ృష్టిలో పెట్టుకొని జొన్నలకు మద్దతు ధర ప్రకటించిందని అన్నారు.నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నంద్యాల,గోస్పాడు,పాణ్యం,గడివేముల తదితర ప్రాంతాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు,లారీలతో జొన్నలు తీసుకొని వస్తున్నారని అన్నారు.అధిక సంఖ్యలో రైతులు రావడంతో హమాలిల కొరత ఏర్పడిందని అన్నారు.సంబంధిత కాంట్రాక్టర్ హామీల ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.హమాలీలు రైతులను ద ృష్టిలో పెట్టుకొని మే డే రోజు సైతం పనులు చేస్తున్నారని అన్నారు.సివిల్ సప్లై అధికారుల నిర్లక్షం వల్ల రైతులకు వాహనాల బాడుగకు అధికం అవుతున్నాయని పేర్కొన్నారు.పాణ్యం,గోస్పాడు,గడివేముల తదితర ప్రాంత రైతులు జొన్నలు సోమవారం నుంచి తీసుకొని రావాలని కోరారు.ఈ మూడు రోజుల్లో హమాలీలు ఎక్కువ సంఖ్యలో పెట్టేందుకు క ృషిచేస్తామని రైతులు సహకరించాలని కోరారు.రైతులకు కనీసం మంచినీటి సౌకర్యం అయినా కల్పించాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు.సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన ద ృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం హమాలీ నాయకులతో సమస్య గురించి అడిగితే మా సమస్యలు చెప్పుకోలేని పరిస్థితి ఉందని చెప్పడం విశేషం.అనంతరం జాయింట్ కలెక్టర్ ద ృష్టికి రైతుల సమస్యలు తీసుకొని వెళ్లారు.ఆయన వెంట పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



# భర్త చెనిపోయిన నెల కే పెన్షన్ ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీ ది విజయలక్ష్మి

**30వ వార్డ్ లో కొత్త పెన్షన్ లను అందజేసిన విజయలక్ష్మి,**

**చేనేతల పురిటి గడ్డ లో చేనేతలను మరిచిన గత ప్రభుత్వం**

**చేనేతలకు ఆదాయ సరికొత్త సామ్రాజ్యన్ని నిర్మిస్తున్న మా ఎమ్మెల్యే బి వి జయనగేశ్వరెడ్డి**

ఎమ్మిగనూర్ పల్లె వెలుగు మే 1 కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గం లో అవ్వతాతలకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ ల పండుగ ఉదయం సూర్యుడు పొడవకముందే ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయం సిబ్బంది చేతుల మీద ప్రారంభం అయ్యింది.నాలుగు చక్రాల తోపుడు బండ్లు ఉన్న పెన్షన్ ఇవ్వకుండా వేధించిన గత ప్రభుత్వం భర్త చనిపోయిన నెలకే కొత్త పెన్షన్ లు మంజూరు చేస్తున్న తీరు ను చూసి



ప్రతిపక్షం నోటిమీద వేలు వేసుకుంటుందని టీడీపి నాయకురాలు విజయలక్ష్మి ఏద్దేవా చేశారు. చేనేతల పురిటి గడ్డ అయిన ఎమ్మిగనూరు నియోజకవర్గం లో నాడు చేనేతల ఓట్ల తో గెలిచి చేనేతలకు తీరని ద్రోహం చేసిన గత ప్రభుత్వం నేడు మా ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి చేనేతలకు సరికొత్త ఆదాయ సామ్రాజన్నే స ృష్టించారు. చేనేతపురి ఎమ్మిగనూరు లో ని చేనేతలకు ఆదాయ వనరుగా సంపద స ృష్టి కి నాంది పలికిన చరిత్ర బి వి కుటుంబం కే దక్కుతుంది అని విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. మరో సారి మా ఎమ్మెల్యే బి వి కుటుంబం కి ఎమ్మిగనూరు ప్రజలు ఆశీర్వదిస్తే ఆంధ్రప్రదేశ్ పటం లో ఎమ్మిగనూరు కేంద్రబిందువుగా ఏర్పడే అభివ ృద్ధి ని మా ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి చేసి చూపిస్తారని విజయలక్ష్మి తెలిపారు.ముప్పై వార్డ్ లో భర్త చనిపోయిన నెలకే మాల సుగుణమ్మ కి విజయలక్ష్మి కొత్త పెన్షన్ అందజేసి సోమప్ప నగర్, తిలక్ నగర్ లలో పర్యటన చేసి తెలుగుదేశం పార్టీ గొప్పతనం గురించి వివరించారు. వార్డ్ లలో వికలాంగుల కు వ ృద్ధులకు పెన్షన్ లు అందిస్తూ యెమ్మిగనూరు అభివ ృద్ధి ని వివరిస్తూ విజయలక్ష్మి ముందుకు సాగారు.కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఇబ్రహీంపట్నం చీఫ్ బ్యూరో మే 1 పల్లె వెలుగు కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద స ృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక ద ృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గించడానికి రూ.600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు.






**వీటీపీఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి క ృషి** వీటీపీఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా క ృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే వసంత క ృష? ప్రసాద్ తో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద ృష్టి తీసుకెళతామన్నారు. గతంలో ఇదే పరిశ్రమలో నాలుగు వేల మందికిపైగా కార్మికులను రెగ్యులైజ్ చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు.

**'ఉచిత ఇసుక'తో భవన కార్మికులకు ఆర్థిక భద్రత**

గత జగన్ ప్రభుత్వ అసమర్థ కారణంగా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలిపోయాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఇష్టారాజ్యంగా అప్పులు చేయడంతో, రాష్ట్రం ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యం భవన నిర్మాణ రంగంపై ప్రత్యేక ద ృష్టిసారించి, ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికులకు నిత్యమూ ఉపాధి లభించే అవకాశం కలిగిందన్నారు. అనంతరం వీపీటీఎస్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి మంత్రి సవితకు వినతి పత్రమందజేశారు. కూటమి నాయకులు, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం సంఘ నాయకులు మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. అంతకుముందు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

**పెన్షన్ల పంపిణీ....** అనంతరం పట్టణంలోని గొల్లపూడి లో మంత్రి సవిత, ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. గొల్లపూడి కరకట్టకు ఇరువైపులా ఉన్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ మ్టాట్లాతూ, తమది కార్మిక పక్షపాతి ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గ ఇన్చార్జి గాంధీ, ఇతర కూటమి నేతలు, భారీ సంఖ్యలో వీటీపీఎస్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.



# అధికారులు కూటమి నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేయాలి

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు,చీఫ్ బ్యూరో మే01: పల్లె వెలుగు** అమరావతి రాజధానులు మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను నూజివీడు నియోజకవర్గ అధికారులు కూటమి నాయకులు సమన్వయంతో కలిసి పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని వర్చువల్ ద్వారా అధికారులు,నాయకులకురాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దిశా నిర్దేశం చేశారు. మే 2వ తేదీ శు క్రవారం జరిగే రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రజలు తరలి రావాలని రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఉదయం పర్యటనకు వచ్చే కూటమి నాయకులు కార్యకర్తలకు మీ మీ గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి బస్సులు అందుబాటులో ఉంటాయని, వాటి పర్యవేక్షణ ఏర్పాట్లు,పర్యటనకు తరలి వచ్చే కార్యకర్తల దేవుళ్ళకు ప్రయాణంలో సకల ఏర్పాట్లు త్రాగునీరు, మజ్జిగ, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా అందించే బాధ్యత నాయకులు అధికారులపై ఉందని మంత్రి సూచించారు.ఆయా గ్రామాల్లో అదనంగా బస్సుల్లో భోజన ఏర్పాట్లు అవసరం మేరకు పెంచుతామని మంత్రి పేర్కొన్నారు, మే 2వ తేదీన రూ.49 వేల కోట్ల పనులకు అమరావతిలో భారత ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేస్తారన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలైన డీఆర్డీఓ, డీపీఐఐటి, రైల్వేకు సంబంధించి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందన్నారు, దేశం గర్వించదగ్గ రాజధాని నిర్మాణం అమరావతిలో జరుగుతుందని తద్వారా వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు, ఈ కార్యక్రమానికి టీడీపీ శ్రేణులతో పాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు కదిలి రావాలనీ మంత్రి పార్థసారథి పిలుపు నిచ్చారు. ఎన్నో ఆర్థిక కష్టాలున్నా 10 నెలల్లో పెద్ద ఎత్తున అభివ ృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి అభివ ృద్ధి చేపట్టిందన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి పూర్తి చేయాలనే క ృత నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారన్నారు. విశాఖపట్నంలో, టీసీఎస్,విరల్ మిట్టర్, స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు రానున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరేలా రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.అమరావతిలో మూడేళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కార్యదీక్ష,దూరద ృష్టి,ప్రధాని మోదీ సహాయ,సహకారంతో కూటమి ప్రభుత్వం త్వరలో దేశం గర్వించే గొప్ప రాజధానిని నిర్మిస్తుందని మంత్రి



పేర్కొన్నారు, ఈ మహా యజ్ఞానికి నూజివీడు నియోజకవర్గం నుంచి సుమారు 10,000 మందికి పైగా ప్రజలు రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

# రాఘవేంద్రుని చిత్రంతో చిత్ర లేఖనంలో విద్యార్థిని ప్రతిభ






**మంత్రాలయం ప్రతినిధి. మే 01 . పల్లె వెలుగు ):**ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి చిత్రాన్ని పెన్సిల్ తో వేసి చిత్రలేఖనంలో ముకుంద ప్రియ అనే విద్యార్థిని తన ప్రతిభను చూపింది. స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన సుజిత మల్లికార్జున కూతురు ముకుంద ప్రియ శ్రీ వైష?వి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 8 వ తరగతి పూర్తి చేసుకుని 9 వ తరగతి లోకి అడుగు పెడుతుంది. గతంలో కూడా సుద్దముక్కతో రాకెట్ ను వేసి సూక్ష్మ కళాకారిణి ప్రతిభ చూపిన ముకుంద ప్రియ వేసవి సెలవులు ఉండడంతో చిత్ర లేఖనం పై ద ృష్టి సారించింది. అందులో భాగంగానే రాఘవేంద్రస్వామి బాలక ృష?ని మూర్తిని ముఖానికి హత్తుకునే విధంగా బ ృందావనంతో పాటు చిత్రం వేసిన రూపం, శివుడు, ఆంజనేయస్వామి రూపాలను వేసిన చిత్రాలు సోషల్ మీడియాలో హల్చల్ అవుతుంది. విద్యార్థిని ప్రతిభను చూసి శభాష్ అంటున్నారు.

# 139 మే డే స్ఫూర్తితో మతోన్మాద కార్పొరేట్ ను అడ్డుకుంటామనే నినాదాలతో లో ఎర్ర జెండా పండుగ జరిగింది(సీఐటీయూ)



**గూడూరు పల్లె వెలుగు మే 1తారీకు** గూడూరు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో 139 వ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా గూడూరులో ఐదుచోట్ల జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది,,గూడూరులో సిఐటియు కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.నారాయణ ఆవిష్కరించారు,హమాలీ లు ఏర్పాటు చేసిన జెండాను సిఐటియు డివిజన్ కార్యదర్శి జే మోహన్ ఆవిష్కరించారు, గూడూరులో బస్టాండులో సిఐటియు మండల అధ్యక్షుడు గుండప్ప అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ, సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్ లు మాట్లాడుతూ 1886 సంవత్సరం 8 గంటల పని హక్కుల కోసం చికాగో నగరంలో తమ ప్రాణాలర్పించి ప్రపంచ కార్మికులకు బానిసత్వం నుండి విముక్తి కల్పించిన పోరాటయోధులకు నివాళులర్పిస్తూ వారి సూర్తితో కార్మికుల హక్కులు చట్టాలు కాపాడుకుందామని,, ఇవే కాకుండా బ్రిటిష్ వారితో పోరాటం చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను నీరుగారుస్తూ నాలుగు కార్మిక కోడ్ ల ను అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని తెలిపారు, మేక్ ఇన్ ఇండియా మేడిన్ ఇండియా పేరుతో దేశంలో ఉత్పత్తి రంగాన్ని పెంచుతామని ప్రచారం చేసుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ నష్టపోయే రకంగా విదేశీ వస్తువులను దిగుమతి చేసుకొని దేశ ఉత్పత్తి రంగాలను నష్టం చేస్తున్నారని విమర్శించారు, వ్యవసాయాన్ని నష్టం చేసే విధంగా మూడు నల్ల చట్టాలను తెచ్చి రైతులతో చావు దెబ్బ తిన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, రైతు పోరాటాల దాటికి తట్టుకోలేక తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పి దొడ్డి దారిన రైతులను మోసం చేస్తున్నారని అన్నారు, దేశ సంపద అయిన ప్రభుత్వ సంస్థలను ఆదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతూ దేశ ప్రజలను అప్పులపాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, దేశం కోసం ధర్మం కోసమని ప్రజల మధ్య మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ లేని గొడవలు స ృష్టించి ప్రజల చైతన్యాన్ని అడ్డుకుంటున్నారని విమర్శించారు, స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించమని అనేక రూపాల్లో పోరాటాలు చేస్తున్న స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయడం లేదు, మరోపక్క వక్ా భూములపై సవరణలు చట్టాలు తెచ్చి వక్ భూములను దోచుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని, స్మార్ట్ మీటర్లు ఇళ్లకుపెట్టి ప్రజలను ఫీవర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఉద్యోగ కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం లేకుండా, రోజురోజుకు వారి హక్కులను హరిస్తూ వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని కార్మికులు డిమాండ్ చేస్తూ ఉంటే భవన నిర్మాణ కార్మికులకు ఉన్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూన్నారని గుర్తు చేశారు, మోటార్ వాహనాల కార్మికులను రోడ్డు భద్రత చట్టం పేరుతో వాళ్లను ముద్దాయిలుగా చేస్తూ శిక్షలు పడే విధంగా లేదా డబ్బులు కట్టే విధంగా చట్టాలు మార్చారు,చిన్నచిన్న పెట్టుబడిదారులు నష్టపోయే విధంగా కార్పొరేట్ మాల్స్ లను పెంచుతూ కోట్ల మంది ఉపాధిని గండి కొడుతున్నారని తెలిపారు, ఇంటెలిజెన్సీ ఆర్టిఫిషియల్ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తూ ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నారని విమర్శించారు, రాజ్యాంగాన్ని కార్మిక చట్టాలను కాపాడుకునే విధంగా 139 వ మేడే సూర్తితో శ్రవజీవులను ఐక్యం చేస్తూ, మతోన్మాదాన్ని కార్పొరేటీ కరనను అడ్డుకుంటామని హెచ్చరిస్తూ కార్మిక రాజ్య స్థాపనే లక్ష్యంగా పనిచేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు, అదేవిధంగా నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని ఈనెల 20న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని, వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కే రాజశేఖర్, దానమన్న,నాగేష్,మధు,మద్దిలేటి,రంగన్న, సుంకన్న,సురేష్,అంగన్వాడి కార్మికుల సుజాత, నాగేంద్రమ్మ, సునంద, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శాంతన్న, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు శేషమ్మ, హమాలి, మున్సిపాలిటీ, అంగన్వాడి, ఆశ, ఆటో తదితర కార్మికులు పాల్గొనడం జరిగింది,



# కార్మిక వర్గం బానిస విముక్తికై మేడే సూర్తీతో 20న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదానికై సిద్ధం కండి

## – సిఐటియు

**నంద్యాల ప్రతినిధి. మే 01 .పల్లె వెలుగు ):**మేడే కార్మికుల పండుగ సందర్భంగా మున్సిపాలిటీ దగ్గర కార్మికులకు టిఫిన్, ప్రజలకు మజ్జిగ పంపిణీ, వైఎస్ఆర్ జంక్షన్ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు ప్రజలకు మజ్జిగ పంపిణీ.అమెరికాలోని చికాగో నగరంలో 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ లక్షలాదిమంది కార్మికులు పోరాటం చేసి వేలాది మంది కార్మికుల ప్రాణత్యాగంతో సాధించుకున్న మే డే సూర్తీతో భారతదేశ కార్మిక వర్గం బానిస విముక్తికై పోరాటం చేయాలని, అందులో భాగంగా ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదానికై సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ఆటో, ట్రాన్స్పోర్ట్ కార్మికుల జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, నాయకులు జైలాన్, సెల్వరాజ్, నాయక్,చంటి, శ్రీనివాసులు,దస్తగిరి, వెంకటరమణ, ప్రవీణ్ లతోపాటు మరో 50 మంది ఆటో, ట్రాన్స్పోర్ట్ కార్మికులు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, హమాలీల ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారతదేశ కార్మిక వర్గాన్ని మాయా బానిసలుగా చేసే విధానాలను అవలంబిస్తుందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేసి పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా చేస్తూ ఎలాంటి హక్కులు లేకుండా చేస్తుందని ఎనిమిది గంటలకు మించి పనిని చేయాలని యాజమాని పై సమ్మె హక్కు నిషేధించిందని యాజమాని వేతనం ఇస్తే తీసుకోవాలని ఇంటికి వెళ్లి పొమ్మంటే ఏమాత్రం క్వశ్చన్ చేయకుండా వెళ్లాలని పరిశ్రమల యాజమాన్లకు కార్మికులంతా బానిసలుగా ఉండాలని చేస్తున్న దుర్మార్గపు విధానాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు కదిలి ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా కార్మికుల జోలికి వస్తే కార్మికుల సత్తా ఏంటో చూపించేలా సమ్మె జయప్రదానికి సిద్ధం కావాలని,ఎనిమిది గంటల పని విధానం కోసం పోరాటం చేసిన అమరవీరుల సూర్తీతో మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని, హక్కుల సాధనకై తరలిరావాలని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కూకటివేళ్లతో పేకలించేలా కార్మిక వర్గ పోరాటాలు జరగాలని, శ్రామిక వర్గ విముక్తికై కార్మిక రాజ్య స్థాపనకై కార్మికులంతా సిద్ధమై ఉండాలని, మేడేస్పూర్తితో పోరాటాలను మరింత ఉద ృతం చేసి భారత దేశ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు హెచ్చరిక చేయాలని ప్రభుత్వం కార్మికుల జోలికి వస్తే పుట్టగతులు ఉండవు అని నిరూపించేలా ఉద్యమాలు జరగాలని అన్నారు. నంద్యాల పట్టణంలో మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్,సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్, బొమ్మల సత్రం హమాలీ



యూనియన్, మార్క్ ఫెడ్ హమాలి యూనియన్, ఫ్రూట్ హమాలీ యూనియన్, ఎలక్ట్రికల్ హమాలీ యూనియన్, గాంధీ చౌక్ హమాలి యూనియన్,నూనెపల్లి హమాలి యూనియన్,గుడ్ షేడు హమాలి యూనియన్, సాయిబాబా నగర్ హమాలి, మూల సాగరం హమాలీ యూనియన్, నూనెపల్లి ఆటో, చమకాలువ వైఎస్ఆర్ జంక్షన్ ఆటో యూనియన్ ,ఏ.కోడూరు, బొల్లవరం,చాబోలు, పెద్ద కొట్టాల, గుడ్ షెఫర్డ్ స్కూల్, ఆర్టీసీ బస్టాండ్, వైయస్సార్ నగర్ – నందమూరి నగర్ ఆటో స్టాండ్, రైల్వే స్టేషన్ చిరు వ్యాపారస్తులు నూనెపల్లి జిలేబి సెంటర్ ఆటో యూనియన్ మరియు నూనెపల్లి చిరు వ్యాపారస్తులు పట్టణంలోని ప్రతాప్ థియేటర్ దగ్గర చిరు వ్యాపారస్తులు యూనియన్ల ఆధ్వర్యంలో సిఐటియు జెండాలను ఎగరవేయడం జరిగిందని వెయ్యి మందికి పైగా కార్మికులు సంబరాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# ధర్మస్థల పుణ్యక్షేత్ర విశిష్టత



**మంత్రాలయం మే 01 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఏ శివాలయంలోనైనా వైష?వ పూజారులను చూడగలమా? ఏవిషా?వలయంలోనైనా జైన మతాధికారులు కనిపిస్తారా... అయితే కరా?టక రాష్ట్రంలోని ఓపురాతన శైవక్షేత్రానికి మాత్రం ఈ ప్రత్యేకత ఉంది. ఈ క్షేత్రానికి ఆ ప్రత్యేకత ఎలా వచ్చిందో తెలుసుకుందాం. కరా?టక రాష్ట్రంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ధర్మస్థల ఒకటి. అందుకే భక్తులందరూ కరా?టకలోని ధర్మస్థలను ఒక్కసారైనా సందర్శించి, ధర్మదేవతలను దర్శించుకుని, మంజునాథుని మనసారా చూసుకోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. ఏదైనా పనిమీద బెంగళూరు వచ్చిన వారు ధర్మస్థలను సందర్శించడాన్ని విధిగా పెట్టుకుంటారు. స్థలపు రాణం...పూర్వం కుడుమ అనే పట్టణం ఉండేది. ఆ పట్టణంలో జైన సైనికాధికారి బిర్మన్న, ఆయన భార్య అంబుబల్లాతి నివసించే వారు. నిరాడంబరులుగా, నిజాయితీపరులుగా, అతిథి సేవ, సాటివారికి సాయం చేసే ఆదర్శప్రాయులైన దంపతులుగా వారిని అందరూ గౌరవించేవారు. ధర్మపరాయణులుగా, ఆపదలలో ఉన్న వారిని ఆదుకునే వారిగా వారికి ఎంతో మంచి పేరుండేది. వారి కీర్తి దేవతల వరకు వెళ్లడంతో నిజంగా వారెంతటి ధర్మనిషా'పరులో తెలుసుకుని, వారు గనక సరైన వారేనని తేలితే, వారి ద్వారా ధర్మపరిరక్షణ, ధర్మప్రచారం చేయిద్దామని ఇద్దరు ధర్మదేవతలు ఒక రాత్రిపూట వాళ్ల ఇంటికి నిరుపేద వ ృద్ధదంపతుల రపంలో వచ్చారు. హెగ్గడే దంపతులు వారిని సాదరంగా ఆహ్వానిం, అతిథి సత్కారాలు చేశారు. ధర్మదేవతలు వారితో తమకు ఆ ఇల్లు ఎంతో నచ్చిందని, ఇల్లు ఖాళీ చేసి తమకు ఇవ్వమని అడిగారు. వారు క్షణం కూడా ఆలస్యం చేయకుండా ముక్కూముఖం తెలియని వారి కోసం ఆఇంటిని ఖాళీ చేసి ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. వారి ఔదార్యానికి సంతోషించిన ధర్మదేవతలు నిజ రూపంలో వారికి సాక్షాత్కరించారు. హెగ్గడే దంపతులు ఎంతో సంతోషంతో వారికి ఆఇంటిని అప్పగించి, వారికి పూజలు చేశారు. ఆఇంటిని అందర నెలియాడిబీడు అని పిలవసాగారు.కాలక్రమేణా ఆఇల్లు కాస్తా ఆలయంగా రూపు దిద్దుకుంది. ఆధర్మదేవతలకు ఇద్దరు పిల్లలు పుట్టారు. వారందరు అక్కడే ఉండి, ధర్మపరిరక్షణ చేయసాగారు. కొంతకాలానికి వారందరూ విగ్రహాల రూపంలో ఆఇంటిలోనే కొలువు తీరారు. అక్కడి ఆలయ పూజారికి ఒకరోజున పూనకం వచ్చి, ఆ దేవతల సన్నిధిలో శివలింగాన్ని ప్రతిష్టించి పూజించవలసిందిగా గ్రామప్రజలను ఆదేశించాడు. దాంతో హెగ్గడే దంపతుల వంశీకుడైన అణ?ప్ప హెగ్గడే అనే అతను మంగుళూరు పక్కనున్న కద్రి నుంచి శివలింగాన్ని తీసుకు వచ్చి ధర్మదేవతల సన్నిధి పక్కనే లింగాన్ని ప్రతిష్టించాడు. ఆ లింగమే మంజునాథుడుగా పూజలందుకుంటున్నాడు. అనంతరం ఓవైష?వుడు తన స్తిరాస్తులన్నింటినీ అమ్ముకుని ఆలయానికి అంగరంగ వైభవంగా కుంభాభిషేకం జరిపించాడు. అప్పటినుంచి ఈ పుణ్యస్థలాన్ని అందరూ ధర్మస్థల అని పిలవసాగారు. ఆలయ వర?న.చెక్కస్తంభాలతో నిర్మితమైన ఈ ఆలయం అందమైన కళాక ృతులతో శోభిల్లుతుంటుంది. ఆలయాన్ని చేరుకోగానే విశాలమైన ముఖద్వారం భక్తులకు స్వాగతం పలుకుతుంటుంది. ఆలయ ప్రాంగణంలో ఒక సన్నిధిలో మంజునాథుడు, మరో సన్నిధిలో నరసింహస్వామి దర్శనమిస్తారు. మరో సన్నిధిలో ?పార్వతీ దేవి, ధర్మదేవతలు కొలువై ఉంటారు. ధర్మస్థల ప్రాంత్రానికి వెళ్లిన భక్తులు ముందుగా ఇక్కడకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలోని నేత్రావతి నదిలో స్నానం ఆచరించి, మంజునాథుని, అమ్మవారిని, నలుగురు ధర్మదేవతలను, గణపతిని, అణ?ప్పదేవుని దర్శించుకొని ఆలయంలో ఇచ్చే తీర్థ ప్రసాదాలను స్వీకరించడం ఆనవాయితీ. అనంతరం ఆలయానికి బయట గల పురాతన రథాలను, వాహన ప్రదర్శనశాలను పుష్ప వాటికను, వసంతమహల్ను సందర్శించు కుంటారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈఆలయంలో జరిగే నిత్యాన్నదానంలో అన్ని కులాలు, మతాలవారూ త ృప్తిగా భోజనం చేయవచ్చు. అవసరం అయితే ఆశ్రయం పొందవచ్చు. గోమతేశ్వరుడు కొలువుదీరిన శ్రావణ బెళగళ ఇక్కడికి సమీపంలోనే ఉంటుంది.ఎలా చేరాలంటే:– బెంగళూరు నుంచి ధర్మస్థలకు చేరుకోవడం సులువు. దేశంలోని అన్ని ప్రధాన నగరాలనుంచి ధర్మస్థలకు నేరుగా బస్సులున్నాయి. మంగుళూరు వరకు రైలులో వెళితే అక్కడినుంచి బస్సులో లేదా ప్రైవేటు వాహనాలలో ధర్మస్థలకు వెళ్లవచ్చు. మంగుళూరు ఎయిర్పోర్ట్ నుంచి కూడా నేరుగా ధర్మస్థలకు బస్సులున్నాయి.

ఈఆలయంలో నిత్యం పదివేలమందికి అన్నదానం, ఆధునిక వైద్యవిజ్ఞాన శాస్త్రానికి సైతం అంతుపట్టని పలు వ్యాధులకు ఔషధ దానాలతోబాటు వేలూ, లక్షలూ వెచ్చించి చదువు కొనలేని పేద విద్యార్థులకు సలక్షణమైన, నాణ్యమైన విద్యాదానమూ జరుగుతుంది. అంతేకాదు, ప్రక ృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు అభాగ్యులు తలదాచు కునేందుకు వీలుగా ఇక్కడ ఆశ్రయమూ లభిస్తుంది. అదే బెంగళూరు నుంచి సుమారు డెభైకిలోమీటర్ల దూరంలో గల ధర్మస్థల క్షేత్రం.

# తాజ్ మహల్ సమీపంలో చెట్లు నరికివేతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

చారిత్రక కట్టడం తాజ్ మహల్ పరిరక్షణకు సంబంధించి సుప్రీంకోర్టు గురువారం నాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. తాజ్ మహల్ కు 5 కిలోమీటర్ల పరిధిలో చెట్లను నరికివేయాలంటే తమ ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు 2015లో తాము జారీ చేసిన ఆదేశాలనే పునరుద్ఘాటిస్తున్నట్లు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. తాజ్ ట్రెపీజియం జోన్ (టీటీజెడ్) పరిధిలోని ప్రాంతాల్లో చెట్ల నరికివేత అంశం సుప్రీంకోర్టు ముందు విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో, తాజ్ కు 5 కిలోమీటర్ల పరిధి దాటి, టీటీజెడ్ లో ఉన్న ఇతర ప్రాంతాల్లో చెట్లను నరికివేయాల్సి వస్తే, సంబంధిత డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్ఓ) లేదా కేంద్ర సాధికారిక కమిటీ (సీఈసీ) నుంచి ముందస్తు అనుమతి పొందాలని ధర్మాసనం సూచించింది.

# మేడే 139 వ కార్మిక దినోత్సవం

**గూడూరు పల్లె వెలుగు )** గూడూరు మండలం కే నాగలాపురం గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో 139 వ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కే నాగలాపురం గ్రామంలో రెండు చోట్ల జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది,ముందుగా హమాలీ కార్మికులు సిఐటియు నాయకులు గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీగా వచ్చి ముఖద్వారం దగ్గర ఉన్న జెండాను గ్రామ పెద్ద సురేష్ ఆవిష్కరించగా, కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న సిఐటియు జెండాను సిఐటియు రాష్ట్ర నాయకులు ఎస్ ఏ సుభాన్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు యస్.ఏ, సుభాన్, గ్రామ పెద్దలు సురేష్, గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకన్న లు మాట్లాడుతూ1886 సంవత్సరం 8 గంటల పని హక్కుల కోసం చికాగో నగరంలో తమ ప్రాణాలర్పించి ప్రపంచ కార్మికులకు బానిసత్వం నుండి విముక్తి కల్పించిన పోరాటయోధులకు నివాళులర్పిస్తూ వారి సూర్తితో కార్మికుల హక్కులు చట్టాలు కాపాడుకుందామని,ఇవే కాకుండా బ్రిటిష్ వారితో పోరాటం చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను నీరుగారుస్తూ నాలుగు కార్మిక కోడ్ ల ను అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని తెలిపారు, మేక్ ఇన్ ఇండియా మేడిన్ ఇండియా పేరుతో దేశంలో ఉత్పత్తి రంగాన్ని పెంచుతామని ప్రచారం చేసుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ నష్టపోయే రకంగా విదేశీ వస్తువులను దిగుమతి చేసుకొని దేశ ఉత్పత్తి రంగాలను నష్టం చేస్తున్నారని విమర్శించారు, వ్యవసాయాన్ని నష్టం చేసే విధంగా మూడు నల్ల చట్టాలను తెచ్చి రైతులతో చావు దెబ్బ తిన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, రైతు పోరాటాల దాటికి తట్టుకోలేక తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పి దొడ్డిదారిన రైతులను మోసం చేస్తున్నారని అన్నారు, దేశ సంపద అయిన ప్రభుత్వ సంస్థలను ఆదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతూ దేశ ప్రజలను అప్పులపాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, దేశం కోసం ధర్మం కోసమని ప్రజల మధ్య మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ లేని గొడవలు స ృష్టించి ప్రజల చైతన్యాన్ని అడ్డుకుంటున్నారని



విమర్శించారు, స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించమని అనేక రూపాల్లో పోరాటాలు చేస్తున్న స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయడం లేదు, మరోపక్క వక్ఫ్ భూములపై సవరణలు చట్టాలు తెచ్చి వక్ భూములను దోచుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని, స్మార్ట్ మీటర్లు ఇళ్లకుపెట్టి ప్రజలను ఫీవర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఉద్యోగ కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం లేకుండా, రోజురోజుకు వారి హక్కులను హరిస్తూ వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని కార్మికులు డిమాండ్ చేస్తూ ఉంటే భవన నిర్మాణ కార్మికులకు ఉన్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూన్నారని గుర్తు చేశారు, మోటార్ వాహనాల కార్మికులను రోడ్డు భద్రత చట్టం పేరుతో వాళ్లను ముద్దాయిలుగా చేస్తూ శిక్షలు పడే విధంగా లేదా డబ్బులు కట్టే విధంగా చట్టాలు మార్చారు,చిన్నచిన్న పెట్టుబడిదారులు నష్టపోయే విధంగా కార్పొరేట్ మాల్స్ లను పెంచుతూ కోట్ల మంది ఉపాధిని గండి కొడుతున్నారని తెలిపారు, ఇంటెలిజెన్సీ ఆర్టిఫిషియల్ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తూ ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నారని విమర్శించారు, రాజ్యాంగాన్ని కార్మిక చట్టాలను కాపాడుకునే విధంగా 139 వ మేడే సూర్తితో శ్రవజీవులను ఐక్యం చేస్తూ, మతోన్మాదాన్ని కార్పొరేటీ కరనను అడ్డుకుంటామని హెచ్చరిస్తూ కార్మిక రాజ్య స్థాపనే లక్ష్యంగా పనిచేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు, అదేవిధంగా నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని ఈనెల 20న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని, వారు పిలుపునిచ్చారు, కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవి, హమాలి కార్మికులు సంఘం నాయకులు అయ్యన్న, సురేంద్ర, ప్రతాప్,విజయ్, శేఖర్, చిన్నయ్యన్న, మునుస్వామి, గ్రామ ప్రజలు ముకే సాబ్, సుంకన్న మరియు గ్రామ ప్రజలు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు,

# మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల్ని కాపాడుకుందాం



సిఐటియు ఆధ్వర్యంలో గడివేముల మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఘనంగా 139 వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్మికుల యొక్క శ్రమను పెట్టు బడిదారులకు దోచిపెట్టడానికి తీసుకువచ్చిన 4 లేబర్ కోడులకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు హక్కులను కాపాడుకోవాలని సిఐటియు జిల్లా నరసింహ నాయక్, సిఐటియు మండల నాయకుల మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో 8 గంటల పని కొరకు జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలను అర్పించారు ఆ పోరాట సూర్తితో ప్రపంచంలోనే అనేక దేశాలలో కార్మికులు ఉవ్వెత్తున ఉద్యమించి ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్నారు మనదేశంలో కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించిన హక్కులను బిజెపి ప్రభుత్వం కాల రాస్తుంది కార్మికులు సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా, 8 గంటల పని విధానానికి తూట్లు పొడుస్తుంది కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి 44 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడలుగా తీసుకువచ్చింది అంగన్వాడీలు ఆశ మధ్యాహ్నం భోజన పథకం స్కీం వర్కర్లకు కనీస వేతనం లేదు అమలు కావడం లేదు ఉద్యోగ భద్రత రాజకీయవేదింపులకు గురవుతున్నారు ఆటో హమాలి అసంఘటితంగా కార్మికులకు ఉపాధి లేక అభద్రతాభావం లో జీవిస్తున్నారు రైతులు కు గిట్టుబాటు ధరలు లేక అలా అవస్థలు పడుతున్నారు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం అమలు కావడం లేదు ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజల ఆదాయాలు తగ్గిపోయి ప్రజల జీవితం అస్వస్థతకు గురవుతున్నారు ఇలాంటి తరుణంలో నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని రైతులకు కనీస మద్దతు చట్టం అమలు చేయాలని కార్మికులు కర్షకులు ఉద్యోగులు మే డే సూర్తితో ఐక్యంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సోమన్న రాజు గోకర్ణ హుస్సేన్నా,లాలు,చంద్ర ఆశా వర్కర్స్ చెన్నమ్మ ఆశాభి బుక్ కీపర్స్ మద్దిలేటి, గోపి, పెద్దన్న,వెంకటేశ్వర్లు,ఆటో కార్మికులు పంచాయతీ కార్మికులు హమారీ కార్మికులు పాల్గొన్నారు

## రైతులకు మేలైన లాభసాటి విత్తనాలను అందించారు :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి








**పెనుమంట్ర (మార్టేరు): చీఫ్ బ్యూరో మే 1,పల్లె వెలుగు** జిల్లాలోని వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రైతులకు మేలైన రకాల లాభసాటి విత్తనాలను అందించడంతోపాటు, నూతన వెరైటీలు విస్తరణను విస్త ృతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు

గురువారం మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏర్పాటుచేసిన గోదావరి మండలం పరిశోధన మరియు విస్తరణ సలహా మండలి సమావేశం -2025 కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.వి సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివన్నారాయణ, మార్టేరు సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం అందజేస్తున్న సేవలపై సంచాలకులు డాక్టర్ పి.వి సత్యనారాయణ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం రూపొందించిన వరి వంగడాలను ప్రపంచ వ్యాప్తంగా 9 శాతం, అలాగే దేశవ్యాప్తంగా 32 శాతం సాగు చేస్తున్నారన్నారు. స్వర? రకమును కూడా మార్టేరు పరిశోధన స్థానం నుండి రూపొందించడం జరిగిందని, ఇది ఎంతో జిల్లాకు గర్వకారణం అన్నారు. మన జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో వరదలు, వర్షాల వలన నీళ్లు నిలబడినప్పుడు వరి పంట దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నాట్లు వేసినప్పుడు కూడా ఇదే పరిస్థితి ఉందని ఈ ఇబ్బందులను అధిగమించే వరి పొంగడాలను జిల్లాలో సాగుకు అందించాలన్నారు. అలాగే కలుపు నివారణకు కూడా ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ఫంగస్, వైరస్ ను తట్టుకొని, తడి నేలల్లో ఇబ్బందిలేని రకాలను సూచించాలన్నారు. పిఆర్-126 వరి రకానికి ప్రత్యామ్నాయంగా ఎంటియు-1121, 1153, 1156, 1140, 1190 తదితర రకాల సాగుకు క్షేత్రస్థాయిలో ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బ్లాక్ రైస్, రెడ్ రైస్ వెరైటీలలో పోషక విలువలును పొందడానికి నూకలాగా చేసుకొని వినియోగిస్తే బాగుంటుందని తెలిపారు. సంబంధిత వెరైటీలపై ప్రదర్శనలను, కిసాన్ మేళాలను ఏర్పాటు చేయాలన్నారు. గుర్రపు డెక్కన్ ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు డ్వాక్రా మహిళల ద్వారా చర్యలు చేపట్టడం జరిగిందని, దీనివలన సాగునీటి అడ్డంకులను తొలగించవచ్చు అన్నారు. రబీలో సాగుచేసిన ధాన్యం తినడానికి వినియోగించడం లేదని, పెద్ద మొత్తంలో ధాన్యం సేకరణకు వెళ్తున్నాయన్నారు. ఖరీఫ్ లో సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నులు, రబీలో సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నులు దాన్యం దిగుబడి వస్తున్నదని, సుమారు పది లక్షలు మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం రైతుల దగ్గర నుండి తీసుకొని, నగదును కూడా 48 గంటల లోపు రైతులు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. మనం వినియోగించే కొత్త వెరైటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు. కొత్త వరి వంగడాలతో విస్తరణ శాతాన్ని పెంచాలని తెలిపారు. మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంకు ఎల్లప్పుడు జిల్లా యంత్రాంగం తరపున ప్రోత్సాహం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివన్నారాయణ, మార్టేరు సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు కొత్త వరి వంగడాలు, కలుపు నివారణ మందులు వివరాలు, డీకంపోజ్ మందులు, నూతన వరి వంగడాల విస్తరణ, అంతర పంటల సాగు, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

పివిఎస్ గోపాలక ృష?ంరాజు, ఎం. రాంబాబు, సత్యనారాయణ రాజు, పెమ్మరాజు తదితర అభ్యుదయ రైతులు వ్యవసాయ సాగులో ఇబ్బందులు, డ్రోన్ల వినియోగం తదితర అంశాలను సమావేశం ద ృష్టికి తీసుకువచ్చారు. మేలైన మార్టేరు వరు వంగడాలు, మొక్కజొన్నలో సమగ్ర కలుపు యాజమాన్యం, ఊరిలో పర్యావరణ పరిరక్షణ కొరకు పంట విశేషాలు సమగ్ర యాజమాన్యం, వ్యవసాయ రంగంలో పక్షుల బెడద నివారణ ఉపాయాలు రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన తదితర సమాచారంతో కూడిన బుక్ లెట్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. చివరగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఫార్మా రోబో తో పురుగుమందుల పిచికారి మరియు డ్రోన్ల వినియోగంతో మందుల పిచికారి అని స్వయంగా పరిశీలించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సైంటిస్టులు డాక్టర్ గిరిజారాణి, డాక్టర్ రాజమణి, డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ రమణ డాక్టర్ మునిరత్నం, అభ్యుదయ రైతులు, మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షలతో సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన ,,, ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 1** పంచాయతీరాజ్ శాఖ ద్వారా బోడబండ గ్రామంలోని మరెమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద రూపాయలు 10 లక్షల తో %జజ% రోడ్ పనులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “గ్రామాల అభివ ృద్ధి ప్రజల జీవితాల్లో సౌకర్యం నింపడమే టీడీపీ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం” అని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని అని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారమే ప్రతి గ్రామంలో అన్ని రకాల వసతులు కల్గించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ డి ఈ, ఏ ఈ జయన్న, కాంట్రాక్టర్ హనుమంతు, విలేకరి నరసింహులు, పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సంచార, దళిత, పీడిత కులాల పిల్లలను చదివిద్దాం

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**కర్నూలు. మే 01 . పల్లె వెలుగు ):** సంచార, దళిత, పీడిత కులాల పిల్లలను చదివించి వారి భవిష్యత్ కు పునాధులు వేద్దామని, ప్రతిభ చూపిన బేడ బుడగ జంగం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం మంచి పరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం కర్నూలు కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో రాష్ట్ర బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పిల్లలకు మీరూ ఏమి ఇవ్వకపోయినా చదువు మాత్రం ఇస్తే భవిష్యత్ లో వారి కాళ్ళమీద వారు బ్రతకగలరన్నారు. అన్ని దానాల కన్నా విద్యాధానం గొప్పదని ఎంపీ శబరి వివరించారు. గుప్త దానం చేసేవారు పేద పిల్లల చదువుకు దానం చేసి పుణ్యం తెచ్చుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. అనంతరం 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన బేడ బుడగ జంగం విద్యార్థులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా బహుమతులు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బేడ బుడగ జంగం జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్, కొండపల్లి గోకారి, సిరివటి రంగస్వామి, బాదిగ సుంకన్న, పెళ్లూరి క ృష?వేణిమ్మ, రేవల్లి వరలక్ష్మి, శిరీషాల జమ్మన్న, ఏకనాథం, సిరువాటి గిరిధర్, శ్రీకాంత్, నంద్యాల, ఆదోని, అనంతపురం, కడప, తదితర ప్రాంతాల సంఘం నాయకులు పాల్గొన్నారు.



## విత్తనాలను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



**సి బెళగల్ పల్లె వెలుగు ) మే 1వ తారీకు** పత్తి విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు సి బెళగల్ మండల పరిధిలోని శివ సాయి ఫర్టిలైజర్ మరియు జైష?వి ట్రేడర్స్ నందు పత్తి విత్తనాల నమూనాలను సేకరించి తాడేపల్లిగూడెం మరియు విశాఖపట్నం ల్యాబ్స్ నకు పంపుతున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం దుకాణాలయందు స్టాక్స్ మరియు ధరల వివరాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పరిశీలించారు ఎవరైనా ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు నాణ్యమైనటువంటి విత్తనాలు పురుగు మందులు అందించాలని తెలియజేశారు అదేవిధంగా రైతులకు కూడా తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీసా సిబ్బంది మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 1** బీసీ కార్పొరేషన్ %ం% ఈడబ్ల్యూఎస్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ (%దీజ ఖీఱఅఖఅఎవ జశీతీజూశీతీష్ఱశీఅ%) మరియు %జుఔ% సహకారంతో నిర్వహించబడుతున్న ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించి, అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రం ద్వారా గ్రామీణ మహిళలు టైలరింగ్ వంటి నైపుణ్యాల్లో శిక్షణ పొందేందుకు అవకాశాలు లభించనున్నాయని, ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళా అభివ ృద్ధి మరియు ఉపాధి లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రయత్నం, బీసీల మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సాధికారతకు నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు

# ఘనంగా 139 వ మే డే ఉత్సవాలు.






**-కార్మికుల హక్కుల సాధనకై ఐక్య పోరాటాలకు సిద్ధం కండి.**

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్,**

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికుల, శ్రామిక పేద ప్రజల వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధమవుదాం.

**-ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. లంకా సుబ్బరాయుడు.**

**బేతంచెర్ల మే 1 (పల్లె వెలుగు.......)** బేతంచర్ల పట్టణం మరియు గ్రామాలలో 139 వ మేడే ఉత్సవాలు సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బేతంచర్ల పట్టణంలో సిఐటియు కార్యాలయం, భవానిర్మాణ కార్మిక సంఘం, డ్రైవర్స్ కాలనీ, అంగళ్ళ బజార్, ఇసుక హ మాలి,లారీ లోడింగ్ హమాలి ఆఫీస్,సంత మార్కెట్, పట్టణంలో 12 చోట్ల మరియు ఆర్ఎస్ రంగాపురం, సిమెంటు నగర్, కొలుములపల్లి గ్రామాలలో సిఐటియు జెండా ఆవిష్కరణ గావించడం జరిగింది. స్థానిక లారీవర్కర్స్ యూనియన్ కార్యాలయం ఏర్పాటు చేసిన బహిరంగ సభ, ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఎస్ సాధిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ, కార్మికులతో ఆనాడు కట్టు బానిసలుగా శ్రమ దోపిడీ జరుగుతున్న తరుణంలో, కార్మికులకు 8 గంటల పని విధానం కొరకు ,1886లో అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్లో యాజమాన్యంనకు, కార్మికులకు జరిగిన పోరాటంలో అమరులైన కార్మికుల రక్తతర్పణంతో, ఉదవించినదే ఈ ఎర్ర జెండా అని అన్నారు.ఈ మేడే దినోత్సవం అనగా ప్రపంచ కార్మికుల దినోత్సవం అని వారన్నారు. ఆనాడు కార్మికుల రక్త తర్పణముతో సాధించిన ఈ మేడే ప్రపంచ వ్యాప్తంగా మేడే గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అయితే ఈనాడు పెట్టుబడిదారులు వారి స్వలాభాల కోసం,8 గంటల పని విధానాన్ని రూపు మాపేందుకు పాలక ప్రభుత్వాలను తమ చెప్పు చేతల్లో ఉంచుకొని,కార్మిక శ్రామికులతో శ్రమ దోపిడీ చేయించడానికి ఎన్నో కుట్రలు పడుతున్నారని అన్నారు. కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారులకు వచ్చిన ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లు చేసి,మరల కార్మికులను కట్టు బానిసలుగా చేసే జీవోలు జారీ చేయడం చాలా దారుణం అని అన్నారు. రైతుల హక్కులను కాల రాసేందుకు, కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలులోకి తీసుకొని వచ్చి, రైతులకు వారు పండించిన పంటలపై హక్కు లేకుండా చేసినందుకు గాను దాదాపు 14 నెలలు ఉద్యమ పోరాటం చేసి వందల సంఖ్యలో ప్రాణాలు అర్పించి,కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేసే విధంగా,ఉద్యమంతో సాధించిన నేపథ్యంలో, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల కన్నీళ్లు తురచడానికి నల్ల చట్టాలు రద్దు చేసినట్లుగా వ్యవహరించి, మరలా దొడ్డి దారిన అమలు చేయడానికి పూలు కోవడం సరైంది కాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు ఈనెల 20వ తేదీ జరగబోతున్న దేశవ్యాపిత సమ్మె,పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగే విధంగా కార్మిక, కర్షక, ఉద్యోగ, స్కీం వర్కర్లు అందరూ ఏకమై సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి, ఆశ, వివోఏ,మిడ్ మిల్స్ ఐకెపి వంటి చిరు ఉద్యోగులపై రాజకీయ కక్షలతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నవారిని తొలగించి, కూటమి ప్రభుత్వ కార్యకర్తలకు, అనుచరులకు అప్పగించడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఇది ఇలాగనే కొనసాగితే రాబోయే రోజుల్లో కార్మికులందరూ ఐక్యమై పాలక ప్రభుత్వాల మెడల్వంచే సమయము ఆసన్నమవుతుందని వారు హెచ్చరించారు.మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి కుటుంబాలు రోడ్డులో పడిన పరిస్థితులకు త్వరలో కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు గత రెండు సంవత్సరాల క్రితం 10 కార్మిక రంగంలో పనిచేసే వారికి నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు జీవోలు జారీ చేసినా,ఈ పాలకవర్గాలు పెడచెవిన పెడుతూ నిర్లక్ష్యంగా కార్మిక వ్యవస్థలు ముప్పు తిప్పలు పెడుతూ, బెదిరింపులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు. పాలకవర్గాలకుఅందుకే చిరు ఉద్యోగులు, స్కీం వర్కర్లు, సంఘటిత ఆ సంగటిత కార్మికులందరూ ఐక్య పోరాడకు సిద్ధం కావాలని, ఈనెల 20వ తేదీ జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్మికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు జి శేబారాణి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం మధు శేఖర్, ఆశ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి నాగేంద్రమ్మ, పుష్పావతి, అంగన్వాడి పట్టణ మరియు మండల కార్యదర్శులు ఎస్ గుల్జార్ బి, ఎన్ కె నాగలక్ష్మి, లారీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, ఎస్ కా జా హుస్సేన్, ఆటో యూనియన్ కార్యదర్శి ఏ మద్దిలేటి స్వామి, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు డబ్బాల హుస్సేన్, రాఘవరెడ్డి, నరసింహ, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు రాజబాబు, వెంకటరమణ, రైతు సంఘం మండల కార్యదర్శి పి. రామ్మోహన్, ఎస్ ఏ కలాం, ఎన్వి రమణ, ఎస్ రహమతుల్లా, రూల్స్ మద్దిలేటి, కిట్టు, వెంకట రాముడు, వన్నూరు, పాపారాయుడు, రాజు, అనూష, విజయలక్ష్మి, అరుణ, రమణమ్మ, మధురవాణి, లక్ష్మీదేవి, రాధమ్మ, చిట్టెమ్మ, తిరుమలేష్, మద్దయ్య, శంకరాపురం నారాయణ, భాస్కర్, బాబయ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎంఈఓ చంద్రశేఖర్, చౌడయ్య



**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి మే :1** జమ్మలమడుగు పట్టణం లోని రేడియన్స్ హైస్కూల్ ప్రాంగణంలో 2024-25 పదవ తరగతి పాసైన విద్యార్థులకు అభినందన సభ కరస్పాండెంట్ దస్తగిరి నిర్వహించారు. చంద్రశేఖర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి నుండి బయలుదేరే సమయం కాలేజీ నుంచి వచ్చే సమయాన్ని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారుఈ సమావేశంలో పెద్దముడియం ఎంఈఓ చౌడయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంతో ముఖ్యమని తెలియజేశారు అలాగే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి వచ్చారని చెప్పారు.మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని ఆ చదువును మీరు ఇంకా కష్టపడి చదవాలని తెలియజేశారు. హిందీ పండిత్ బికారి సాహెబ్ హిందీ పాటలతో చదువు గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ హర్షద్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ చింతకుంట సురేంద్ర,గడ్డం బ్రదర్స్, విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్మికుల పీకలపై వేలాడే కత్తులే న్యూ లేబర్ కోడ్లు.



**కడప పల్లె వెలుగు ప్రతినిధి మే :1** కార్మికుల హక్కులను గుండు గుత్తగా హననం చేశారు.

12 గంటలు పని చేయించుకునే స్వేఛ్చ పారిశ్రామిక అధిపతులకు ఇచ్చారు.

కేంద్రంలో 44 చట్టాలను, రాష్ట్రాలలో డజన్ల కొద్ది కార్మిక రక్షణ చట్టాలు రద్దు చేశారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను బిజెపి ప్రభుత్వం ఆమోదించింది.

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్. 2025 మే 1వ తేదీ గురువారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవం "మే డే" సందర్భంగా సిపిఎం నూతన జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సాయంత్రం 5 గంటల కు సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కడప కార్పొరేషన్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు కార్మిక సంఘాల ర్యాలీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం, ఎన్డీఏ కూటమి కార్మికుల పీకలపై వేలాడే కత్తులే న్యూ లేబర్ కోడ్లు పార్లమెంటులో ఆమోదించి, పారిశ్రామిక అధిపతిలకు రోజుకు 12 గంటలు పనులు చేపించుకోవడానికి అనుకూలంగా కార్మిక చట్టాల సంస్కరణలు తీసుకొని వచ్చి ఆధునిక బానిసత్వాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్మికుల హక్కులను గుండు గుత్తగా హననం చేశారని తీవ్రంగా ఆరోపించారు. కేంద్రంలో కార్మిక రక్షణ, భద్రత , సామాజిక న్యాయం అందించే 44 చట్టాలనూ, రాష్ట్రాలలో డజన్లకొద్దీ కార్మిక సంక్షేమ చట్టాలను, జీవోలను, ఆర్డినెన్లను, పథకాలను, ఒక్కసారిగా రద్దు చేశారని విమర్శించారు. శ్రమ దోపిడీ పెంచి జీతభత్యాలు తగ్గించారన్నారు. కార్మికులకు ముందస్తుగా నోటీసులు లేకుండా, జీతభత్యాలు ఇవ్వకుండా తొలగించే హక్కును దేశంలోని విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు, బడాపారిశ్రామిక అధిపతులకు అవకాశం కల్పించారన్నారు. ప్రభుత్వ రంగం లో కీలకమైన బాధ్యతల్లో శాశ్వత ఉద్యోగులను మాత్రమే తప్పనిసరిగా నియమించాలని రాజ్యాంగ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా , కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ , డైలీ వేజ్ వర్కర్ల నియామకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. కార్మిక సంఘాల ఏర్పాటు చేసుకోవాలంటే పని ప్రదేశంలో ఉన్న కార్మికుల్లో 51 శాతం ఏ యూనియన్ లో అయినా సభ్యులుగా ఉండాలని నిబంధన పెట్టి కార్మిక సంఘాలు లేకుండా, యాజమాన్యాల అన్యాయాన్ని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారు అన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు కొలువుతీరి ఉన్నాయని వారికి వ్యతిరేకంగా కార్మిక సంక్షేమం, భద్రత, రక్షణ, సామాజిక న్యాయం కోసం ఐక్య పోరాటాల అవసరం కార్మిక వర్గంపై నేడు ఉందని వారు పిలుపునిచ్చారు.

## అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

**కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి**

**ప్రభుత్వ సంస్థలు ప్రవేటుపరం తగదు**

## ఘనంగా మైలవరం నందు 139 మేడే వేడుకలు



**మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి మే :1** మైలవరం మండలలో గురువారం139మేడే సందర్భంగా మైలవరం మండలం నందు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచవ్యాప్తంగా కులాలకు, మతాలకు,ప్రాంతాలకు అతీతంగా హిందూ, ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు. దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరెట్ల ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే, విమానయానం, పోర్టు , ఎల్ఐసి,బిఎస్ఎన్ఎల్ ,విశాఖ ఉక్క సంస్థలున్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ విధానాలను సంకనేత్తుకొని ఇటు ఉద్యోగులను అట ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్స్ లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మపలికి కాలయాపన చేయడం తగదన్నారు. అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ తో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండయ్య సంజీవ రాయుడు దాసు లక్ష్మీనారాయణ మోహన్ నాగన్న ఓబయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన,,,,,
## మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్ ,,,,



**నందవరం పల్లె వెలుగు మే 1** నందవరం గ్రామ ప్యాట గేరి చాకలి రంగన్న కూతురి వివాహానికి హాజరయిన టిడిపి మండల నాయకులు దేశాయ్ గురురాజ్ ఈ శుభ కార్యక్రమానికి మాజీ సర్పంచు రామన్న గౌడు, దేశాయ్ యూత్ అద్యక్షులు సాదిక్, అబ్దుల్ , కె శివ, మూకన్న, నందవరం గ్రామ టిడిపి తెలుఉగు యువత అద్యక్షులు అజయ్, ఎస్సీ కాలనీ స్కూలు చైర్మన్ పి శివ, చాకలి శివ, షబ్బీర్, చాకలి మంజు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద పులి మృతి



**ఆత్మకూరు మే 01 పల్లె వెలుగు** నల్లమలలో మరోసారి పెద్దపులి మ ృతి పలు అనుమానాలకు తావిస్తోంది. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. పెద్దపులి మ ృతికి కారణాలను అటవీ శాఖ అధికారులు గోప్యంగా ఉంచి పోస్టుమార్టం నివేదిక తర్వాత ఎన్ టి సి ఏ కారణాలను వెల్లడిస్తుందని అడవి శాఖ అధికారులు మీడియా సమావేశంలో సమాధానాలను దాటవేశారు. అనుమానస్పద స్థితిలో పడి ఉన్న పెద్దపులి మ ృతి సంఘటన నంద్యాల జిల్లా, ఆత్మకూరు వన్యప్రాణి అడవి డివిజన్ ఆత్మకూరు రేంజ్ గుమ్మడాపురం బీట్లో చోటు చేసుకుంది. ఆత్మకూరు నల్లమల అంటేనే పెద్దపులల సహజ ఆవాస కేంద్రం. నాగార్జునసాగర్ - శ్రీశైలం పెద్ద పులుల అభయారణ్యం దేశంలోనే అతి పెద్దది. అలాంటి కీలకమైన ఆత్మకూరు అడవి డివిజన్లో ఐదు సంవత్సరాల వయసున్న పెద్దపులి మ ృతి చెందింది. ఈ మ ృతి పలు అనుమానాలకు తావిస్తున్న అటవీ శాఖ అధికారులు మాత్రం వాస్తవాన్ని పక్కదారి పట్టిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబా మాత్రం పెద్దపులి ఏ విధంగా మ ృతి చెందిందో తాము చెప్పలేమని పోస్టుమార్టం నివేదిక అందిన తర్వాత ఉన్నతాధికారులు వాస్తవాలను చెబుతారన్నారు. వేటగాళ్ల ఉచ్చుకు పడిన ఆనవాళ్లు లేవని, సహజంగానే మ ృతి చెంది ఉండవచ్చని డిప్యూటీ డైరెక్టర్ చెబుతున్నారు. పెద్ద పులి మ ృతి చెంది 30 రోజులు అయి ఉండవచ్చని అటవీ శాఖ అధికారి చెప్పిన విషయంపై కిందిస్థాయి అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ లోపించినట్లేనని మీడియా ప్రశ్నించగా డిప్యూటీ డైరెక్టర్ సమాధానాన్ని దాటవేశారు. ఇదిలా ఉంటే పెద్దపులి మ ృతి చెందిన అటవీ ప్రాంతంలో గుమ్మడాపురం, సింగరాజు పల్లి చెంచు గిరిజనులు పూరి పాకలు వేసుకొని మేకలను అటవీ ప్రాంతంలో మేపుకుంటున్నారు. చెంచులు లేని సమయంలో అటవీ శాఖ సిబ్బంది ఆరు గిరిజనుల పూరి గుడిసెలు దగ్ధం చేశారు. అక్కడే ఉన్న మేకల ఎరువులను తరలించుకొని పోయారు. ఈ సంఘటనపై బాధ్యత నల్లమల చెంచులు అటవీశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేశారు.



## విద్యార్థులు విద్యలో రాణించాలి:
## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**అత్తిలి (బల్లిపాడు)చీఫ్ బ్యూరో: మే 1,పల్లె వెలుగు** ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, విద్యలో రాణించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాక ృష? ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత బల్లిపాడు పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పిఎం శ్రీ నిధులు రూ.15.58 లక్షల వ్యయంతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ ను, రూ.5 లక్షల వ్యయంతో అభివ ృద్ధి చేసిన వాలీబాల్, షటిల్, కబాడీ, లాంగ్ జంప్ కోర్టులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కల్పించే దిశగా ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో లేని విధంగా కెమిస్ట్రీ ల్యాబ్ ను ఈ పాఠశాల నందు ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. ప్రైవేటు పాఠశాలలో ప్లే గ్రౌండ్స్ కొరత కూడా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు ఆట స్థలాల నిర్మాణాలను కూడా పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి భవిష్యత్తును పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారనేది గుర్తించుకోవాలన్నారు. విద్యార్థులలో పోషక విలువలు తగ్గకుండా ఉండేలా మంచి మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్, ఆర్వో వాటర్, తదితర ఏర్పాట్లను కూడా చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆట స్థలాన్ని ప్రారంభించిన అనంతరం సరదాగా కొంత సమయం కలెక్టర్, శాసనసభ్యులు రెండు టీములుగా ఏర్పడి వాలీబాల్ ను ఆడి ఉత్సాహపరిచారు. అనంతరం వేణుగోపాల స్వామి దేవస్థానం దగ్గరలో చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు స్వయంగా అందజేశారు. తదుపరి ఎన్ ఆర్ జి ఎస్ నిధులు రూ.1.85 లక్షల వ్యయంతో నిర్మించిన మినీ గోకులం షెడ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి, రైతును కొన్ని విషయాలు తెలుసుకున్నారు. అక్కడే ఉన్న నాటు కోడి పిల్లల హేచరీస్ ను సందర్శించి, పిల్లలు తయారీ, పెంపకం తదితర విషయాలపై యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో సమగ్ర శిక్ష ఏపీసి శ్యాంసుందర్, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, హెడ్మాస్టర్ బాలసుబ్రమణ్యం, ఈవోపీఆర్డి ఎం శ్రీనివాస్, డి ఎల్ డి వో ప్రభాకర్, ఎంపీడీవో పీ. శామ్యూల్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులు అంటే అంత చిన్న చూపా







**- కారణం చెప్పకుండా గుడిసెలను తగలబెట్టడం న్యాయమేనా...?**

**- మేకల ఎరువును కూడా ఎత్తుకెళ్లడం సమంజసమేనా..?**

**- గిరిజనులమని మాపై దౌర్జన్యమా...?**

**- మాకు న్యాయం చేయాలి**

**కొత్తపలి పల్లె వెలుగు** అటవీ ప్రాంతం, వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులు అంటే అటవీశాఖ అధికారులకు అంత చిన్న చూపా అని గిరిజనులు ఈదన్న, సాంబయ్య, చిన్న మూగేన్న, పెద్ద లింగన్న, హుస్సేనయ్య, శివలు ప్రశ్నించారు. గురువారం మండల పరిధిలోని సింగరాజు పల్లె గంగి రేవు చెరువు సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వారు విలేకరులతో మాట్లాడారు. మేము ఆరేళ్లుగా గంగిరేవు చెరువు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆనుకొని నివాసం ఉండే వాళ్ళము. అక్కడ ఉన్న పంట పొలాలను, గట్ల వెంట మామిడి చెట్లను వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ, మేకలను మేపుకుంటూ అక్కడే నివాసం ఉండేందుకు గుడిసెలు వేసుకుని జీవనం సాగించే వాళ్ళము అన్నారు. ఖరీఫ్ లో వ్యవసాయం చేసి ఎండాకాలం వస్తే అక్కడినుండి గుమ్మడాపురం గూడెం లో ఉండే వాళ్ళమన్నారు. ఈ క్రమంలో మేమందరం పెద్ద గుమ్మడాపురంలో ఉండగా ఆదివారం 27వ తేదీన ఎవరూ లేని సమయంలో అటవీ శాఖ అధికారులు మా గుడిసెలను కారణం చెప్పకుండా తగలబెట్టారని వాపోయారు. పంటల సాగులో వేసుకునేందుకు ఉంచుకున్న రెండు ట్రాక్టర్ల మేకల ఎరువును కూడా అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా ఎత్తుకుపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అడవి బిడ్డలమని, చదువు లేని వారమని మాపై ఇంతటి అరాచకానికి పాల్పడడం బాధాకరమన్నారు. నివాసముండే గుడిసెలను తగలబెడితే మేము ఎక్కడ ఉండాలని ప్రశ్నించారు. ఆరు గుడిసెలను అటవీ శాఖ అధికారులు తగులబెట్టి బూడిద పాలు చేశారన్నారు. వాటితోపాటు సాగు చేసుకుంటున్న మామిడి చెట్లను కూడా కాల్చి వేశారని కన్నీటి పర్యంతమయ్యారు. ఉన్నతాధికారులు మా సమస్యపై ద ృష్టి సారించి న్యాయం చేయాలని వారు కోరారు.

## రాష్ట్ర వికలాంగుల పెన్షన్ పెంపు పై పోరుబాటయాత్ర విజయవంతం

### డా"మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు రాష్ట్ర వికలాంగుల గౌరవ అధ్యక్షులు,,




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 1** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల హక్కుల సమస్యలపై వారికి వెన్నంటూ ఉంటూ 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వికలాంగుల హక్కులు పెన్షన్ పెంపు పై 100 కిలోమీటర్ల పోరబాట యాత్రలో 2000 వేల మందితో కలిసి అప్పటి ప్రభుత్వానికి ప్రతిపక్షానికి వికలాంగుల సమస్యలను ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా విన్నవించారు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మేము ఎంచుకున్న సమస్యల పరిష్కారానికి సూపర్ సిక్స్ మేనిఫెస్టో లో లేనప్పటికీ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ బీటీ నాయుడు బి.వి జయనాగేశ్వర్ రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యే , యన్ చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ముఖ్యమంత్రివర్యులు నారా లోకేష్ ప్రస్తుతం విద్యా శాఖ మంత్రి కి చెప్పడం ఎన్నికల హామీలలో ఒకటిగా చేర్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచుతామని శాశ్వతంగా బెడ్లోనే ఉన్న వికలాంగులకు 15000వేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని వికలాంగులకు గౌరవ పెన్షన్ అందించినందుకు గాను ఫిలిం ఛాంబర్ విజయవాడ 30వ తేదీన ఆత్మీయ అభినందన సభ ఏర్పాటుచేసి డా" మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు రాష్ట్ర వికలాంగుల గౌరవ అధ్యక్షులు ని ఆహ్వానించిన రాష్ట్ర గ్రంధాలయాల చైర్మన్ శ్రీ కోటేశ్వరరావు రాష్ట్ర అందుల ఉద్యోగస్తుల చైర్మన్ శ్రీ రవీంద్రబాబు జిల్లా అధ్యక్షులు ఎం వీరేష్ జిల్లా ట్రెజరర్ బి గిరిబాబు జిల్లా ఈసీ మెంబర్ బి లక్ష్మి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు కులాలకు మతాలకతీతంగా పేదవాడి సమస్యలను విన్న వెంటనే స్పందించే మంచి మనసున్న మానవతవాది డా"మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు అని నియోజకవర్గం ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల వికలాంగులు అందులు హక్కుల సంఘం నాయకులు పాల్గొన్నారు

## అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి,






**రక్త తర్పణంతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలి, ,,,**

**కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి,,,,,**

**ఘనంగా 139 మేడే కార్మికుల దినోత్సవం విజయవంతం: ఏఐటీయూసీ,,,,,**

**సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపద పునః పంపిణీ చేసి ఇవ్వాలని,,,,**

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు., ,,,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 1** గురువారం 139 మేడే సందరరేగా ఎమ్మిగనూరు పట్టణం నందు శ్రీనివాస థియేటర్ సమీపంలో కార్మికుల బైక్ ర్యాలీ నీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ప్రారంభించారు. మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి.. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం... కార్మికుల హక్కుల కాలరాసే 4 లేబర్ కోడ్స్ చట్టాలను వ్యతిరేకిస్తాం అసంఘటిత హమాలీ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని ఏఐటీయూసీ జిందాబాద్ అంటూ నినదిస్తూ పట్టణ వీధిలలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలో 13 ప్రాంతాలలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలు చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, ఏఐటియుసి తాలూకా తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మ గురుడు మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచవ్యాప్తంగా కులాలకు, మతాలకు,ప్రాంతాలకు అతీతంగా హిందూ, ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు. దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరెట్ల ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే, విమానయానం, పోర్టు , ఎల్ఐసి,బిఎస్ఎన్ఎల్ ,విశాఖ ఉక్క సంస్థలున్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ విధానాలను సంకనేత్తుకొని ఇటు ఉద్యోగులను అట ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్స్ లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మపలికి కాలయాపన చేయడం తగదన్నారు. అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ తో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు, వెంకటేష్,ప్రసన్నరాజు, రామచంద్ర గౌడ్, ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు దాదావళి,బజారి, విజయేంద్ర,సింహారెడ్డి, మల్లికార్జున,రాజీవ్, నరసింహులు,ఎల్లప్ప, మాలిక్, కాజా,ఇస్మాయిల్, నాగరాజు,సుంకన్న,గోపాల్, రవి,ఎల్లప్ప,శివ,ఖాదర్, తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా మేర్వ వారి పెండ్లి సందడి



**సిరివెళ్ల.(పల్లె వెలుగు).** నంద్యాల పట్టణంలోని మహానంది వెళ్లే దారిలో శివ గార్డెన్స్ లో సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని శ్రీమతి మేర్వ లక్ష్మీ నరసమ్మ, మేర్వ చలపతి రెడ్డి సాక్షి పత్రిక సీనియర్ జర్నలిస్ట్ గార్ల కనీష్ట పుత్రుడు విషు?వర్ధన్ రెడ్డి కి, సిరివెళ్ల మండలం కామినేని పల్లె గ్రామ వాస్తవులు శ్రీమతి మేరువ లీలావతి, కీర్తిశేషులు మేరువ పెద్ద నరసింహ రెడ్డి పుత్రిక వివాహ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా బ్యాండ్ వాయిద్యాలతో ఆర్కెస్ట్రా తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి, ఆళ్లగడ్డ వైఎస్సార్ నాయకులు భూమా కిషోర్ రెడ్డి, బిజెపి నేత బోరెడ్డి లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు. బ్యాండ్ వాయిద్యాలతో పూల మాలలతో కార్య నిర్వాహకులైన మేర్వచిన్న నరసింహారెడ్డి, చలపతి రెడ్డిలు అక్కడికి వెళ్లి స్వాగతం పలికారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలకు సుమారు 3వేల మంది హాజరు కావడంతో మండపం అంత కిక్కిరిసింది.స్వీట్లతో, చేసిన పలు రకాలైన వంటకాలను స్వీకరించారు.

## పేదలను ఆర్థికంగా ఆదుకోవడానికే పెన్షన్లు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 1 పల్లె వెలుగు** పేదలను ఆర్థికంగా ఆదుకోవడానికే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఉదయం కొర్లగుంట సంజయ్ గాంధీ కాలనీలోని రామాలయం వద్ద 8,9 డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి పెన్లను ఆయన అందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ఇచ్చి మాట నిలుపుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కిందని అన్నారు. తిరుపతిలో 18,666 మంది పెన్షనర్స్ కు ఎనిమిది కోట్ల ఇరవై లక్షల పదకొండు వేల ఐదు వందల రూపాయలు అందించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో రెండు వేల నుంచి మూడు వేలు పెంచడానికి ఐదేళ్ళు పట్టిందని ఆయన విమర్శించారు. బటన్ నొక్కుడు పేరుతో సగం మందికి పెన్షన్లను ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. పేదలందరికి ఆర్థిక తోడ్పాటు అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి మూడు రోజులపాటు శ్రీ పాలేటి గంగ జాతర

### - ఏకోపల్లె గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు



**దూరు పల్లె వెలుగు ప్రతినిధి మే :1** మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామపంచాయతీలో శ్రీ గంగమ్మ, శ్రీ అంకాలమ్మ, శ్రీ చౌడేశ్వరి తల్లి ఆశీర్వాదములతో నేటి నుండి మూడు రోజులపాటు శ్రీ పాలేటి గంగ జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామ దేవతలకు పూజలు,బొల్లెపు గ్రామ ప్రవేశము, రతి ముగ్గు వేయుట, మరియు అమ్మవారికి అలంకరణ కలస స్థాపన రాత్రికి పెద్దిరాజు కథ చెప్పబడును. శనివారం ఉదయం పుట్ట బంగారు తెచ్చుట, రాత్రికి గంగమ్మ వేషధారణ అలాగే గంగా కాటమరాజు కథ తెల్లవారుజాము వరకు చెప్పబడును, అలాగే శనివారం రాత్రి 7 గంటలకు అన్నదానం ఉంటుందని తెలిపారు.ఆదివారం ఉదయం పాలేటి యాగం, గ్రామ బోనాల కార్యక్రమం ఉంటుందని కావున చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈ జాతరను కనులారా వీక్షించి ఆ తల్లి దీవెనలకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని గ్రామ పెద్దలు ప్రజలు తెలిపారు.

## శ్రీ గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి



**చక్రాయిపేట పల్లె వెలుగు ప్రతినిధి మే : 1** బిశ్రీ గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి అంతకుముందు చక్రాయపేట మండలం కుప్పం గ్రామం లో నూతన అంకాలమ్మ తల్లి దేవాలయం గుడి ప్రారంభోత్సవ కార్యక్రమం అలాగే చక్రాయపేట మండలం లోని నాగులగుట్టపల్లి గ్రామంలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు%ా. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలు



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ మే 01:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్ పుట్టినరోజు వేడుకలు మండల కన్వీనర్ గణేష్ మరియు మాజీ జెడ్పిటిసి కే నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జై కుమార్ కు పూలమాలలు వేసి శాలు వాతో సత్కరించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప, మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప, నిరంజన్, గౌడనకుంట నాగరాజు, హనుమంతరాయుడు, చంద్రప్ప, మంజునాథ్ గౌడ్, రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు ఇతరులు పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి తరలిన తెదేపాశ్రేణులు



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ మే 01**: మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముంబాగాన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి భారతదేశ ప్రధానమంత్రి ముఖ్య అతిథులుగా హాజరై రాజధాని పునర్నిర్మాణ కు అత్యంత ప్రాముఖ్యత కల్పించడం గమనార్హం. ఈ కార్యక్రమానికి అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జెండా ఊపి నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, చంద్రప్ప, మంజునాథ గౌడ్, డీలర్లు నాయకులు తదితరులు తరలి వెళ్లారు.

# నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్ టీ ఏ నిబంధనలు పక్కాగా పాటించాలి.

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప,చీఫ్ బ్యూరో మే 1 :పల్లె వెలుగు** జిల్లాలో ఈ నెల 4న నీట్ యూజీ- 2025 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్టిఏ సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించి.. విజయవంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు సూచించారు. జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.

**నిషేధించబడిన అంశాలు :** అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించే ముందు .. అత్యంత సున్నితమైన మెటల్ డిటెక్టర్ల సహాయంతో ఏర్పాటు చేసిన విస్త ృతమైన ఫ్రిస్కింగ్ నిబంధనలకు లోబడి అనుసరించాలి. అభ్యర్థులు ఈ క్రింది వస్తువులను పరీక్షా కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకెళ్లడానికి అనుమతించబడరు. ఏదైనా ప్రింటింగ్ పేపర్స్, బిట్స్, జ్యామితి/పెన్సిల్ బాక్స్, ప్లాస్టిక్ పర్సు, కాలిక్యులేటర్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్‌లు, ఎరేజర్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, ఎలక్ట్రానిక్ పెన్/స్కానర్, మొదలైన వస్తువులు. ఎలక్ట్రానిక్ వస్తువులైన మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్‌లు, మైక్రోఫోన్, పేజర్, హెల్త్ బ్యాండ్ వంటి ఏదైనా కమ్యూనికేషన్ పరికరాలతో పాటు.. వాలెట్, గాగుల్స్, హ్యాండ్‌బ్యాగులు, బెల్ట్, క్యాప్ వంటి ఇతర వస్తువులు. ఏదైనా వాచ్/రిస్ట్ వాచ్, బ్రాస్లెట్, కెమెరా, ఆభరణాలు/లోహ సంబంధిత వస్తువులు అలాగే... ఏదైనా ఆహార పదార్థాలు, ప్యాకింగ్ వస్తువులు, వాటర్ బాటిల్ మొదలైనవి. మైక్రోచిప్, కెమెరా, బ్లూటూత్ పరికరం వంటి కమ్యూనికేషన్ పరికరాలను దాచడం ద్వారా అనైతిక మార్గాల కోసం ఉపయోగించగల ఏవైనా ఇతర వస్తువులు. స్క్రీనింగ్ తర్వాత, ఏ అభ్యర్థి అయినా అటువంటి అనుమానాస్పద వస్తువును, పరికరాన్ని తీసుకువెళుతున్నారని కనుగొనబడితే.. పరీక్షా హాల్‌లోకి నిరాకరించడం జరుగుతుంది.లి




**డ్రెస్ కోడ్ తప్పని సరి..** నీట్ (యుజి) – 2025 పరీక్షకు హాజరయ్యే ఎన్టిఏ నిబంధనల మేరకు ఈ క్రింది డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా అనుసరించాలి.: ఎ. ఎక్కువ అలంకరణతో ఉన్న నిండైన దుస్తులు మరియు/లేదా పొడవాటి స్లీవ్‌లు అనుమతించబడవు. పరీక్షా కేంద్రంలో సంప్రదాయ/ సంప్రదాయ దుస్తులలో వచ్చిన వారికి చివరి రిపోర్టింగ్ సమయానికి కనీసం ఒక గంట ముందు సంబంధించిన వస్తువులను అప్పగించాలి. అభ్యర్థికి ఎటువంటి అసౌకర్యం లేకుండా సరైన ఫ్రిస్కింగ్ చేయడం జరుగుతుంది. పరీక్ష హాలులోకి చెప్పులు, తక్కువ మడమలతో చెప్పులు అనుమతించబడతాయి తప్ప షూస్ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడవు. అనివార్యమైన (వైద్య, మొదలైనవి) పరిస్థితుల కారణంగా ఏదైనా సమస్యలు ఉంటే, అడ్మిట్ కార్డులు జారీ చేయడానికి ముందు ఎన్ టి ఏ యొక్క నిర్దిష్ట ఆమోదం తీసుకోవాలి. అభ్యర్థులు ఎన్‌టిఏ జారీ చేసిన సూచనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. పరీక్షను నిర్వహణ స్క్రీనింగ్ సమయంలో మహిళా అభ్యర్థులకు మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో మాత్రమే క్లోజ్డ్ ఎన్‌క్లోజర్ స్క్రీనింగ్ జరుగుతుంది. అభ్యర్థులు తమ వెంట పాస్పోర్ట్ సైజు ఫోటో అతికించిన అడ్మిట్ కార్డుతో పాటు.. మరొక పాస్పోర్ట్ సైజు ఫోటోను.. పొందుపరిచిన ప్రొఫార్మా ప్రకారం హాజరు షీట్లో అతికించాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ వెంట ఖచ్చితంగా ఒక ఒరిజినల్ ఐడెంటిటీ ప్రూఫ్ కార్డు, అలాగే పిడబ్ల్యుబిడి అభ్యర్థులు సర్టిఫికేట్ తీసుకువెళ్లాలి. అలాగే.. ఒక పోస్ట్ కార్డ్ పరిమాణం (4 “%ఇ%6”)తో తెల్లని బ్యాక్ గ్రౌండ్ కలిగిన ఫోటోను ముందుగా డౌన్‌లోడ్ చేసిన ప్రొఫార్మాలో అతికించి అడ్మిట్ కార్డుతో జత చేయాలి.తప్పకుండా పాటించాల్సిన అంశాలు...లి అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో పరీక్షా రోజున ఈ క్రింది పత్రాలను మాత్రమే తీసుకురావాలి. అలా తీసుకురాలేని అభ్యర్థులు పరీక్షలో కూర్చునేందుకు అనుమతించబడరు. అధీకృత ఫోటో ఐడిలలో ఏదైనా ఒరిజినల్ పాన్ కార్డ్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటరు ఐడి/పాస్‌పోర్ట్/ఆధార్ కార్డ్/రేషన్ కార్డ్/క్లాస్ 12 అడ్మిట్ కార్డ్ ఛాయాచిత్రంతో/ప్రభుత్వం జారీ చేసిన ఇతర చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడి వంటి కార్డులను తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ౹

# కార్మికుల, కర్షకుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

**ఆత్మకూరు మే 01 పల్లె వెలుగు** నాడు కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగం చేసి 8 గంటల పని దినాలు సాధించుకుంటే నేడు పాలకులు చట్టాలు మార్చుతూ పని గంటల పెంపుకు నాంది పలుకుతున్నారని మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఉద్యమించా లని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, జిల్లా నాయకులు పుల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణధీర్ లు అన్నారు. 139 వ మేడే సందర్భంగా ఆటో, హమాలీ యూనియన్ ల దగ్గర 16 కేంద్రాలలో జెండావిష్కరణలు చేయడం జరిగింది. అనంతరం సిఐటియు కార్యాలయం నుంచి బస్టాండ్, గౌడ్ సెంటర్ పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే అన్నారు. 139 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి, వెట్టీ చాకిరికి, యాజమాన్యాల బానిసత్వానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పనికోసం మహత్తరా పోరాటలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ పోరాటాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కార్డు తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తున్న పరిస్థితి ఉన్నదని, ఆదాని, అంబానీలకు అనుకూలంగా తమ విధానాలని ప్రవేశ పెడుతున్నారని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఎనిమిది గంటల పది దినాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసే పరిస్థితి కొనసాగుతున్నదని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ విపరీతంగా పెరుగుతున్న అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వేతనాలు పెంచడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యం



వహిస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు భాస్కర్, నాగేశ్వరావు, ఇస్మాయిల్, జబివుల్లా, సద్దాం, మల్లయ్య, పుల్లయ్య, చాంద్, మా భాష, వీరన్న, సి. వెంకటేశ్వర్లు, రఫీ, కలిముల్లా, రామ్ బాబు, నాగన్న, గౌడుగు రాజు, మంజుల, లక్ష్మీదేవి, ప్రియాంక, సువర?మ్మ, భారతి, శాంతి, వరలక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అమరాపురంలో ఘనంగా మేడే

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ మే 01:** మండల కేంద్రంలోని సిఐటియు మండల కార్యదర్శి బాబు ఖాన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా అమరాపురం పాత పంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బస్టాండ్ నందు మానవ హారంగా ఏర్పడి కార్మికులకు ప్రమాదకరంగా మారిన నాలుగు చట్టాలను రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండాలని సిఐటియు మండల కార్యదర్శి మహబూబ్నగర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగమణి, జ్యోతి, అనసూయ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి తరలిన తెదేపాశ్రేణులు




**పల్లె వెలుగు గడివేముల.**

నంద్యాల జిల్లా గడివేముల మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం గడివేముల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవగుప్త, ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి భారతదేశ ప్రధానమంత్రి ముఖ్య అతిథులుగా హాజరై రాజధాని పునర్నిర్మాణ కు అత్యంత ప్రాముఖ్యత కల్పించడం గమనార్హం. రాజధాని అమరావతి కోసం జరిగిన భూమి పూజలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. మళ్లీ ఆయన రెండోసారి అమరావతికి వస్తున్నారు. ఈ పర్యటనను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పర్యటిస్తారు. అమరావతి నిర్మాణ పనులను మళ్లీ కొత్తగా ప్రారంభిస్తుండటంతో ఈ పర్యటన కీలకంగా మారింది. ఈ సందర్భంగా మోదీ. ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అవన్నీ పూర్తైతే.. అమరావతి రూపురేఖలు మారిపోగలవు. ఎందుకంటే వాటిలో కొన్ని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి ఉన్నాయి. ఈ టూర్‌లో అడుగడుగునా సీఎం చంద్రబాబు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీ గారితో శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని మండల కేంద్రాల నుంచి తరలివస్తున్న తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు తెలుగు తమ్ముళ్లకు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లడం జరిగినది.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం మే 1 పల్లె వెలుగు** )దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (01.05.2025) శ్రీనివాస భజన బ ృందం, విజయవాడ వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, లింగాష్టకం, శ్రీశైల శివమయం, శివశివ శంకరా, శంభో హరహర మహాదేవ, లింగాష్టకం, శ్రీశైలవాస, పార్వతినాథుడా, శ్రీగిరిమల్లయ్య, పాతాళగంగమ్మ, కైలాసవాసుని, ఎవరికీ ఎవరయ్య ఈశ్వరా మొదలైన పలు భక్తిగీతాలను, భజనకీర్తనలను ప్రమీలారాణి, బోసు, ఉమాదేవి, రాధిక, శైలజ, శివకుమారి, సుజాత తదితరులు ఆలాపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ పరిరక్షణలో భాగంగా ??? నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోండి ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ..



**పల్లె వెలుగు వెలుగోడు:** మండలంలోని హౌసింగ్ లేవట్లను సందర్శించి గ ృహ నిర్మాణాలను వేగవంతం చేయవలసిందిగా లబ్దిదారులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీమతి నా

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) మే 1 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పైపాళ్యం పంచాయతీ గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ వల్లియప్ప, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్, తెలుగు యువత చెక్కు నత్తం మణి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మురళి, కుప్పం తెలుగుదేశం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణి చేసిన టీవీ టెక్నీషియన్స్ సభ్యులు






**నంద్యాల ప్రతినిధి. మే 01 . పల్లె వెలుగు )**:మే డే సందర్భంగా స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు వేసవి నుండి ఉపసమానం కోసం మజ్జిగ పంపిణి చేసిన నంద్యాల టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ సభ్యులు. మే డే సందర్భంగా ముఖ్య అతిథిగా మంత్రివర్యులు ఫరూక్ ని ఆహ్వానించి వేసవి ద్రుత్య వివిధ పనులు మీద నంద్యాలకి వచ్చే ప్రజలకు సూర్యుడి నుండి ఉపసమానం కోసం మజ్జిగ పంపిణి నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి శివ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలగా రాష్ట్ర యూనియన్ ఆదేశాలు మేర మజ్జిగ పంపిణి నిర్వహించడం జరిగింది అన్నారు అలాగే ప్రభుత్వంనికి మారుతున్న టెక్నాలజీ అనుకూలంగా ప్రత్యేక శిక్షణ తరగతులు మా టీవీ టెక్నీషియన్లకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, నంద్యాల యూనియన్ అధ్యక్షులు జయపాల్,ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, కార్యదర్శి శివ యాదవ్, కోశాధికారి వీర రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎల్లా గౌడ్,కిషోర్ కుమార్,కరీముల్లా,గోకరి,రహీమ్ బేగ్ మరియు సభ్యులు పాలుగోన్నారు.

# కుప్పం ఆర్టీసీ డిపో వద్ద మేడే వేడుకలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ) మే 1:**కుప్పం ఆర్టిసి డిపో వద్ద గురువారం మే డే వేడుకలు రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం కుప్పం డిపో కార్మికులకు మేడే శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆర్టీసీ ఉద్యోగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఈదురుగాలులతో భారీగా వడగండ్ల వాన ఇంటిపై నేల కూలిన భారీవ ృక్షం.. డ్రైనేజీ కాలువ నిండి ఇళ్లల్లోకి మురుగునీరు.



**మహానంది, మే 01 పల్లె వెలుగు** – మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వడగండ్ల వాన,ఈదురుగాలులతో గురువారం సాయంత్రం భారీ వర్షం పడింది.సుమారు అరగంట పాటుగా ఆకాశం మేఘావ ృతమై ఉరుములు,మెరుపులతో వడగండ్లు కురిశాయి. ఒక్కసారిగా కురిసిన వాన బీభత్సంతో ప్రజలు భయంతో వణికిపోయారు. గ్రామంలో ఈదురుగాలులతో భారీగా కురిసిన వర్షానికి,రైతులకు చెందిన అరటి తోటలు నేలకూలాయి.కొత్తకోట్టాలలో సుధాకర్ కు చెందిన ఇంటి మీద భారీ వ ృక్షం నెలకోరడంతో పెను ప్రమాదం తప్పింది. గాజులపల్లె మెట్ట యందు డ్రైనేజీ కాలువలు నుండి మురుగునీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో ఇళ్లల్లోకి వచ్చిన మురుగునీరుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.విద్యుత్‌సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గాజులపల్లి గ్రామం తో పాటు మండలం లోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వాన కురిసింది.

# మడకశిర నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఉప్పార్లపల్లి శివన్న



**అమరాపురం పల్లె వెలుగు మే 01:** మడకశిర నియోజకవర్గం వైకాపా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా అమరాపురం మండలం బసవన్నపల్లి గ్రామపంచాయతీ ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన శివన్న నియమితులైనట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం కల్పించిన వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు మడకశిర సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, నాయకులు జిల్లా కార్యదర్శి, మాజీ జడ్పిటిసి జీబి శివకుమార్, వైటీ ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి నర్సి గౌడ్, రంగే గౌడు, రవి శేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వాగేష్, హలుకూరు కాంత్ రాజు, జడ్పిటిసి అనంతరాజు, స్టూడియో శ్రీనివాస్, మహేంద్ర లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివ ృద్ధికి తన వంతు కృషి చేసి పార్టీ అభివ ృద్ధికి కష్టపడి పనిచేస్తానని ఆయన తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిరుపేదలకు కొండంత అండ. ఎమ్మెల్యే గిత్తజయ సూర్య

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడంలో ముందడుగు



**జూపాడుబంగ్లా మే 1 (పల్లె వెలుగు** ఎన్టీఆర్ భరోసా పథకం నిరుపేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లను అందిస్తారు. మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో గురువారం స్వయంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో నిరాధారణకు గురిఅయిన నిరుపేదలకు భరోసా అభినందనీయం అన్నారు.ప్రతినెల వ ృద్ధాప్య, వితంతు, వికలాంగులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల ప్రభుత్వం పింఛన్ అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు అశోక్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సువర?మ్మ, గ్రామ సర్పంచ్ శ్యామలమ్మ, శేఖర్ గౌడ్, శేఖర్, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, రవికాంత్, రవికుమార్ యాదవ్, వీరారెడ్డి, క ృషా?రెడ్డి, సుధాకర్, మండల నాయకులు మండలఅధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆర్థికంగా ఆదుకోవడానికి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం:

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 1 పల్లె వెలుగు** పేదలను ఆర్థికంగా ఆదుకోవడానికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలోఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. స్థానిక బొరుగుల బట్టి వీధిలో పెన్షన్ల పంపిణీకి విచ్చేసిన ఎమ్మెల్యే అఖిలప్రియ కు కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే**

భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీన 4000 వేల పింఛన్ను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది టిడిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు, ఉద్యోగస్తులు,నిరుద్యోగులు ప్రతి ఒక్కరూ చాలా ఇబ్బందులకు గురయ్యారని గత ప్రభుత్వం లాగా కాకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్కరికి సేవలందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు వైసిపి పాలనలో రాజధాని ఎక్కడ అంటే చెప్పలేని విధంగా ఉండేది ఇప్పుడు అలా కాదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం మద్దతు ఇవ్వడం జరుగుతుంది రేపు రెండో తారీకున ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమరావతికి రానున్నారని అమరావతిని డెవలప్మెంట్ చేస్తామని కేంద్రమే వస్తుందంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంత మంచి ప్రభుత్వమో మీరే అర్థం చేసుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిన్న మీడియాతో మాట్లాడుతూ గోడ పడిపోతే అధికారులను కలెక్టర్లను ఇంకా సంబంధిత అధికారులను అడగాలి కానీ చంద్రబాబు నాయుడు ఏదో తప్పు చేశారంటూ మాట్లాడం ఏంటి అంటూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. విశాఖలో గ్యాస్ పేలి చనిపోయిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు ఇచ్చానని జగన్మోహన్ రెడ్డి అంటున్నారు. కనీసం ఆరోజు వారిని పట్టించుకునే నాథుడే లేకపోతే టిడిపి వాళ్ళు వెళ్తున్నారని తెలుసుకొని పోలీసులను అడ్డం పెట్టుకొని వారిని ఆపించిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఎమ్మెల్యే అఖిలప్రియ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్11వ వార్డు కౌన్సిలర్ పసల భారతి హుస్సేన్ భాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కండి...సిఐటియు

**బనగానపల్లె మే 1 పల్లె వెలుగు** మే డే సూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటానికి సిద్ధం కావలెనుని సి ఐ టి యు నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం కోయిలకుంట్ల పట్టణంలో కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో 3 కేంద్రాలలో మే డే ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఏం సుధాకర్ మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం ఆనాడు కార్మికుల విరోచిత పోరాటంలో బలైన కార్మికుల సూర్తితో 139 వ మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఉన్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్మికులు ప్రశ్నించే హక్కు లేకుండా గొంతు నొక్కడం జరిగిందన్నారు. కోట్లాదిమంది కార్మికులకు ఇప్పటికీ జాబ్ సెక్యూరిటీ లేదన్నారు. వారి సంక్షేమం పట్ల ఏ మాత్రం పట్టించుకోలేదని బడా కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇచ్చుకుంటూ వారి అభివృద్ధి దేశ అభివృద్ధిని గర్వపడుతున్నారన్నారు. కానీ దేశంలో బ్రతికే ప్రతి ఒక్కరు ప్రభుత్వ యొక్క ఫలాలు పొందాలని ఆ రకమైన సంక్షేమ ఫలాలు పొందేందుకు మే డే సూర్తితో పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే కార్మికుల,కర్షకుల హక్కులకు భంగం కలిగిస్తూ గిట్టుబాటు ధర లేకుండా రైతులను నట్టేట్ల ముంచుతుందన్నారు. రాబోవు కాలంలో ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్ధం కావాలని దీనికి ఎర్రజెండా నాయకత్వం వస్తుందని ఆయన అన్నారు . ఈ సందర్భంగా కోయిలకుంట మేజర్ గ్రామపంచాయతీ ప్రకాష్ నాయుడు గారితో ఆటో కార్మికులకు గుర్తింపు కార్డు పంపిణీ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ,స్వఛ్ఛభారత్ కార్మికులకు ఈరోజు నుండి ప్రమాద బీమా అమలు చేస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకట లక్ష్మమ్మ, వడ్డే సుబ్బరాయుడు ,ఓబులేసు, కత్తి ఓబులేసు, రాములమ్మ, త్యాగరాజు, వెంకటేష్, రఘు ,నడిపెన్న, బుజ్జి, ఆటో కార్మికులు ,అంగనవాడి, స్వఛ్ఛభారత్ కార్మికులు, చిన్న వ్యాపారస్తులు ,గ్రామపంచాయతీ కార్మికులు , కార్మిక సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

# వైభవం గా పట్రపల్లి గంగమ్మ తల్లి జాతర

**- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి**

**- ఘన స్వాగతం పలికిన బొడ్డే రమణా నాయుడు**



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి మే : 1** ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజుపల్లి పంచాయతీలో వెలసిన పట్రపల్లి గంగమ్మ తల్లి జాతరను నిర్వాహకులు వైభవం గా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్రపల్లి గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నేత బొడ్డే వెంకటరమణ నాయుడు ఆహ్వానం మేరకు రాజంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ మేడా మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ఆయనకు బొడ్డే రమణ నాయుడు, రాసాల నరసింహనాయుడు,ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ వెంకట సుబ్బారెడ్డి బొడ్డే రమణాయ నాడు నరసింహనాయుడు ఆధ్వర్యంలో బాణాసంచా పేలుస్తూ, బాజా భజంత్రీలు వాయిస్తూ స్వాగతం పలికారు. వారు గంగమ్మ ఆలయం వద్దకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మేడా మల్లికార్జున రెడ్డి కి శాలువా కప్పి , గజమాలతో సన్మానించారు. అనంతరం బొడ్డే రమణా నాయుడు స్వగృహం నందు విందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఒంటిమిట్ట, సిద్ధవటం మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై తమ ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు సుబ్బారెడ్డి కొత్తపల్లి బబ్బిలి రాయుడు, ఎస్వి రమణ, ఈశ్వరయ్య, పత్తి సుబ్బరాయుడు, కత్తి ఐవారయ్య, మన్నూరు కృష?య్య, షేక్ అజమతుల్లా ఒంటిమిట్ట సిద్ధవటం మండల పరిధిలోని టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన భూమా..



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 1 పల్లె వెలుగు** రుద్రవరం మండలం నరసాపురం గ్రామ టీడీపీ నాయకుడు గుర్రం చిన్న పక్కిర కుమారుని వివాహానికి ఆళ్లగడ్డ టీడీపీ యువనేత భూమా జగత్ విఖ్యాత రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముత్తలూరు సమీపంలోని జి ఎస్ ఆర్ కళ్యాణమండపం లో జరిగిన వివాహానికి భూమా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట ఎంపీపీ నల్గొండ లక్ష్మీదేవి



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి మే :** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ, బీసీ కాలనీ లో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ ఒకటవ తారీఖు న తెల్లవారుజామున నుండి వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ తో ఎన్టీఆర్ భరోసా టెన్షన్ కార్యక్రమాన్ని ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి చేతుల మీదుగా ఎన్టీఆర్ పెన్షన్ పిణీ చేయడం జరిగింది మండలం లో నేడు గురువారం నెల నెల ఒకటవ తారీఖున మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నల్గొండు వెంకటసుబ్బారెడ్డి సీతాపురం ఖాదర్ భాషా దొంగల నడిపి వెంకట సుబ్బారెడ్డి కొలసలకుంట్ల ప్రసాద్ కాకి పెంచలయ్య చెరువుపల్లి పెంచలయ్య ఒంటిమిట్ట వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు చిట్టేటి రామచంద్ర య్య సచివాలయ సిబ్బంది,ముఖ్య నాయకులు యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఇంజనీరింగ్ విద్యార్థి



**తిరుపతి పల్లె వెలుగు ప్రతినిధి మే : 1** బీక్స్ ట్రేడ్ యాప్ ద్వారా సుమారు 6 లక్షల 50 వేలరూపాయలు లూటీ స్టాక్ మార్కెట్లో లాభాలు వచ్చేలా మోసపూరిత ప్రచారం ఫేక్ ఆప్ లతో జాగ్రత్తగా ఉండండి తిరుపతి నేర విభాగం తిరుపతి రూరల్ కొప్పరవాండ్ల పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఫేక్ స్టాక్ మార్కెట్ లో సుమారు 5 లక్షల 56,000 పోగొట్టుకున్న వైనం. పోలీసుల కథనం మేరకు తిరుపతి రూరల్ కొప్పరవాండ్లపల్లి గ్రామానికి చెందిన మెకానిక్ ఇంజనీరింగ్ విద్యార్థి కొన్ని ఫేక్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ గ్రూపుల ద్వారా వచ్చిన కొన్ని మెసేజ్లు క్లిక్ చేసి గ్రూపుల ద్వారా నేహా అగర్వాల్ అనే మహిళ,నిమేష్ ఇద్దరు కలిసి కొన్ని వాట్సఅప్ గ్రూప్లో జాయిన్ చేసి పథకం ప్రకారం సుమారు 6 లక్షల రూపాయలు బిక్స్ ట్రేడ్ యాప్ లో ఇన్వెస్ట్మెంట్ చేయించి తద్వారా మంచి లాభాలు వస్తాయని ఆశ చూపించి మరో పది లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేస్తే పెద్ద మొత్తంలో లాభాలు చూడొచ్చని నమ్మ పలికారు. సదరు బాధితుడు మోసపోయానని గ్రహించి వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్కు ఫిర్యాదు చేశాడు. తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అందులో

# ఆళ్లగడ్డలో ఘనంగా మేడే వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 1 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలో 139వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నంద్యాల జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమిషనర్ కిషోర్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామిలు పాల్గొన్నారు. అనంతరం తాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక చట్టాలు ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 40 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కేంద్ర ప్రభుత్వం చట్టం తేవాలని ప్రయత్నం చేస్తుందన్నారు. దీని వలన కార్మికులకు నష్టదాయకమే గాని లాభదాయకం ఏమీ లేన్నారు. 25 సంవత్సరాల పైబడి పని చేస్తున్న కార్మికులందరూ మున్సిపాలిటీ రంగంలో, అంగన్వాడీ రంగంలో పని చేయుచున్న కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనములు మరియు పర్మినెంట్ చేసే వరకు మన పోరాటాలు కొనసాగుతాయని కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, ప్రతాప్, ఓబులేసు, వెంకటయ్య, సిఐటియు పట్టణ అధ్యక్షులు సుబ్బారాయుడు, నరసరాముడు, పుల్లమ్మ, సువర?మ్మ, సాలమ్మ, శ్రీరాముడు, బాల ఓబయ్య, జయరాజేషు, లింగమయ్య, దావీదు, అంగన్వాడీ నాయకురాలు టీచర్స్ శాంతమ్మ, పెద్దక్క, నరసమ్మ, శబనా, మున్ని తదితరులు పాల్గొన్నారు.

నాలుగు రోడ్ల సెంటర్లో మేడే ఉత్సవాలు నాలుగు రోడ్ల కూడలి వద్ద: పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఆటో సంఘం వారు ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నాయకులు పవన్ , శ్రీను, సంజీవ, రసూలు, ప్రసాదు, లింగమయ్య, నరసింహ, చంద్ర, యేసు, అల్లూరి గంగన్న తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ శ్రేయస్సే ఎస్టీయు ధ్యేయం

**బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి మే : 1** ఉపాధ్యాయ,విద్యారంగ శ్రేయస్సే ఎస్టీయు ధ్యేయమని ఆసంఘ రాష్ట్రఅదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఇలియాస్ భాష,సంగమేశ్వరరెడ్డిలు పేర్కొన్నారు. ఎస్టీయు బద్వేలు మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం బద్వేలులోని విశ్రాంత ఉద్యోగుల భవనం నందు మండలశాఖ అధ్యక్షుడు ఎస్.రమేష్ రాజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటీవల వెలువడిన పదోతరగతి పరీక్షాఫలితాలలో బద్వేలు మండలంలోని ప్రభుత్వపాఠశాలల యందు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సంధర్భంగా హాజరైన రమణారెడ్డి,ఇలియాస్ భాష,సంగమేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే ఉదయించి,ఆనాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఎస్టీయు అన్నారు.ప్రభుత్వాలు ఏవైనా,పాలకులు ఎవరైనా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు సాగించి,పలు సౌలభ్యాలను సాధించడంలో ఎస్టీయు పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. ఆనాటి పాలకులు,ప్రభుత్వాల నుండి సాధించుకున్న ఫలితాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తూ, ఉపాధ్యాయ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమన్నారు.ఉద్యమాలు,పోరాటాలు చేసి సాధించుకున్న పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి,సిపియస్ ను ప్రవేశపెట్టి ఉద్యోగుల భవిష్యత్తును నడిరోడ్డుపాలు చేసే ప్రభుత్వచర్యలు గర్హనీయమన్నారు.ఇది చాలదన్నట్లుగా ఇటీవల కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ఆమోదింపజేసుకున్న పెన్షన్ సవరణబిల్లుతో పెన్షనర్లు కూడా తీవ్ర నష్టాలను,కష్టాలను చవిచూడాల్సివస్తుందన్నారు.వెంటనే ఈ సవరణబిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. అదే విధంగా పన్నెండవ పీఆర్సీ గడువు సమీపించి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ కమీషన్ నియామకం,ఐఆర్ పై దృష్టి సారించకపోవడం సరికాదన్నారు.వెంటనే పన్నెండవ పీఆర్సీని నియమించి, 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలన్నారు.అదే విధంగా పదకొండవ పీఆర్సీ బకాయిలు,డిఎ బకాయిలను ఎపుడు చెల్లిస్తారో చెప్పకుండా మౌనం వహించడం తగదన్నారు. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలోని గందరగోళానికి తెరదించి,ప్రాథమిక పాఠశాలలను,ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంపై దృష్టిసారించాలన్నారు.విద్యారంగంలో చేపట్టే సంస్కరణలు మేలు చేసేవిగా ఉండాలే తప్ప నష్టం చేసేవిగా ఉండకూడదన్నారు. విద్యారంగంపై,ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలు ఇదే వైఖరిని కొనసాగిస్తే మరో భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదన్నారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బద్వేలు.

ప్రథమస్థానం. .దీక్షిత 591. ద్వితీయ స్థానం : . నాగశ్రీనిత్య: 582. తృతీయ స్థానం: తన్వీరుల్ హసన్.578. హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ విద్యార్థులు. ప్రథమ స్థానం: పి వసంత. 886 ద్వితీయ స్థానం:జి.గురులత.876. తృతీయ స్థానం: కె అనిత871 %పూజ. జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల బద్వేలు. ప్రథమస్థానం. . శ్రీవిద్య 561.

ద్వితీయ స్థానం : కె.శ్రావణి : 524.

తృతీయ స్థానం: %ూాూా% పల్లవి. 491

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చెన్నకేశంపల్లి..

ప్రథమస్థానం. %ూా%.వంశ వర్ధన్ .474.

ద్వితీయ స్థానం : జి.నాగేంద్ర :431.

తృతీయ స్థానం: %%. రవిచరణ్ 411.

వీరికి మెమెంటో, మెడల్, బహుమతి గా ఫైల్, బ్యాగ్ అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి. వెంకటసుబ్బారెడ్డి, మండలవిద్యాశాఖాధికారి ఎన్.చెన్నయ్య,రాష్ట్రకమిటీకన్వీనర్ చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పి . వి కృషా?రెడ్డి,జిల్లా ఆర్థికకార్యదర్శి జి.రామ్మోహన్, రాష్ట్రకమిటీ కోకన్వీనర్ ఎన్.వెంకటసుబ్బయ్య,జిల్లాఅసోషియేట్ అధ్యక్షుడు పద్మనాభరావు, రామసుబ్బయ్య,రీజినల్ కన్వీనర్ యం.సుబ్బరాయుడు, రీజనల్ కోకన్వీనర్ టి.వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, శివరాజ్, జకరయ్య, సి.నరసింహారెడ్డి ,సి తిరుపతి రెడ్డి,గురయ్య,రమణారెడ్డి,థామస్ ,విజయభాస్కర్ రెడ్డి,మేకరామసుబ్బయ్య, బి. శ్రీనివాస్,జి.గోవిందు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొని అభినందన ప్రోత్సాహకాలు అందజేయడం జరిగినది..




# ఒంటిమిట్ట ఎస్సై శివ ప్రసాద్ సేవలు ప్రశంసనీయం – సన్మానం

## ఒంటిమిట్ట పాత్రికేయులు



**ఒంటిమిట పల్లె వెలుగు ప్రతినిధి మే :1** ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్ సేవలు ప్రశంసనీయమని, కేవలం 9 నెలలలోనే ఒంటిమిట్ట మండల ప్రజల అభిమానాన్ని దోచుకున్నారని ఒంటిమిట్ట మండల పాత్రికేయులు అన్నారు. ఆయన బ్రహ్మంగారి మఠానికి బదిలీ కావడంతో ఒంటిమిట్ట మండలానికి చెందిన పాత్రికేయులు గురువారం తమ కార్యాలయము నందు చిరు బదిలీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి పూలమాలవేసి సన్మానించారు. పాత్రికేయులు మాట్లాడుతూ రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రాముని బ్రహ్మోత్సవాల్లో అలుపెరుగని కృషి చేశారని అన్నారు. తాను ఒంటిమిట్ట మండలంలో బాధ్యతలను చేపట్టినప్పటి నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మండలంలో జరగకుండా చర్యలు చేపట్టారన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తమ సమస్యలను తెలుసుకుంటూ వెంటనే పరిష్కార మార్గాలను చేపట్టే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ పాత్రికేయులు గుండ్రాతి మహేశ్వరయ్య, ముస్తఫా, రవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# చలో అమరావతి కోన్ రెడ్డి శివచంద్ర రెడ్డి సర్పంచ్ ఆధ్వర్యంలో

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే :1** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారంభం కార్యక్రమమునకు విచ్చేస్తున్న మోడీ సభలో పాల్గొనేందుకు ప్రొద్దుటూరు నియోజకవర్గం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రారెడ్డి మరియు టిడిపి 11 వవార్డు నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి ,19వ వార్డు కౌన్సిలర్ మునీర్ ఆధ్వర్యంలో అమరావతికి బయలుదేరుతున్న కూటమి అభిమానులు.



# జి అయ్యవారిపల్లెలో పిడుగు పాటుకు దగ్ధం



**ఉదయగిరి పల్లె వెలుగు ప్రతినిధి మే :1** నెల్లూరు : ఉదయగిరి మండల పరిధిలోని కొండ కింద గ్రామాలలో ఒకటైన జి అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో సాయంత్రం భారీగా పిడుగుపాటు గురైంది. పిడుగుపాటుకు తాటి చెట్టు పూర్తిగా దగ్ధమైనవి. మానవాళికి జంతువులకు ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికీ వ్యవసాయ పొలాల కంచె మాత్రం కాలిపోయింది. పిడుగుపాటు వలన పరిసర ప్రాంతాలకు విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోవడంతో విద్యుత్ కి అంతరాయం ఏర్పడింది. పిడుగు పడిన ప్రదేశాన్ని ప్రజలు ఆసక్తిగా చూసారు. . ప్రతినిత్యం కంచె వెంబడి గేదెలు ఆవులు మేస్తూ ఉంటాయని అదృష్టవశాత్తు ఈరోజు అవి లేకపోవడంతో అపార నష్టం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు.

# జీవితంలో విద్య జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత.



**ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదు.**
**ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన.**
**ఉన్నత శిఖరాలు ఎరిగిన వారు జన్మభూమి కి సేవలు చేయాలి.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో: మే 1( పల్లె వెలుగు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు ఎదిగిన ప్రతి ఒక్కరు తాము పుట్టిన జన్మభూమికి సేవలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రజా ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. విద్యను బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు.

**ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో** కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చిన్నతనం నుండే ఉత్తమ విద్యను అభ్యసించి అనుకున్న స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందినప్పుడే కుటుంబాలను పోషించుకుంటారని, ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఈ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతున్నదని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడానికి చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిషు? దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరంతో పాటు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల,



కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర?త ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర?త సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భగవంతునితో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు.




## ప్రధానికి స్వాగతం తెలియజేసే కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి పల్లె వెలుగు ప్రతినిధి మే :1 భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మేనెల 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో ప్రధానికి స్వాగతం తెలియజేసే కార్యక్రమ ఏర్పాట్లు పై తెలుగుదేశం కూటమి నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మోడీ పర్యటన ఏర్పాట్లు మరియు స్వాగతం పలికి కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని కార్యక్రమానికి వచ్చే కూటమి నాయకులు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వేసవి ఎద్దడి ద ృష్టిలో పెట్టుకొని కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలందరికి మజ్జిగ త్రాగునీరు అందే ఏర్పాట్లు అందరూ కలిసి సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులతో కలిసి పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు



నారాయణఖేడ్ మే/1/ పల్లె వెలుగు

✓ నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా మే డే నిర్వహించడం జరిగిం దన్నారు ఈ సందరరేగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడే పండుగను నిర్వహిస్తారన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు మే డే అన్నారు హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు ఇప్పటికే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ఉద్యోగుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తున్నామన్నారు ఇప్పటికైనా పాలకవర్గాలు కార్మికులకు సంబంధించిన కనీస వేతనాలు జీవోలను అమలు చేయాలన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాల్ని తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తామన్నారు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆర్టీసీ డ్రైవర్ పర్మినెంట్ చేయాలని హమాలీ కార్మికుల కనీస వేతనాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వాలు స్పందించకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కనీస వేతనాలకు పోరాటానికి సిద్ధమవుతామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ దత్తు రెడ్డి పుప్పాల అశోక్ లక్ష్మణ్ గణేష్ రవి కాశీనాథ్ నరసమ్మ ఆనంద్ రాజు నరసింహులు సురేఖ సాయమ్మ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు గ్రహీత జానపద ప్రముఖ కవి గాయకుడు రేలా విజయ్.







ములుగు జిల్లా బ్యూరో : మే1(పల్లె వెలుగు ములుగు జిల్లాకు చెందిన ప్రముఖ జానపద తెలంగాణ ఉద్యమ కవి గాయకులు రేలా విజయ్, తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ కేంద్రంలోని బాలాపూర్ బడంగ్ పేట పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో నింగి నేల మేము సైతం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ఉద్యమ భావజాలాన్ని వ్యాప్తి చేసిన ములుగు జిల్లాకు చెందిన ప్రముఖ జానపద రేలారే రేలా విజయ్ శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందరరేగా పలువురు సాహితీవేత్తలు కళాకారులు కవులు ప్రజా సంఘాల ఉద్యమ నాయకులు రేల విజయ్ ని అభినందించారు. ఈ సందరరేగా రేలా విజయ్ ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన ప్రముఖ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ గాయకులు దరువు అంజన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.

**సిపిఐ ములుగు జిల్లా కమిటీ.**
**సహాయ కార్యదర్శి జంపాల రవీందర్.**
**జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా. పిలుపు.**



ములుగు జిల్లా బ్యూరో : మే 1( పల్లె వెలుగు . ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో. అంబేద్కర్ బొమ్మ వద్ద. మే డే సందరరేగా సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. మండలంలోని 14 గ్రామాల్లో సిపిఐ పార్టీ జెండాలు ఎగరడం జరిగింది. ములుగు మండలంలోని ములుగు . కాసిం దేవి పేట. జంగాలపల్లి. ఇంచర్ల. పత్తిపెల్లి. పొట్లాపూర్. అబ్బాపూర్ శ్రీరాములపల్లి జాకారం. కన్నయ్య గూడెం రాయిని గూడెం. లాలాయగూడెం జగ్గన్నగూడెం. అంకన్న గూడెం. తదితర గ్రామాల్లో మేడే జెండాలు ఎగురవేసి. అనంతరం ములుగు జిల్లా ప్రజానీకం ఉద్దేశించి. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా. పాల్గొని మాట్లాడుతూ మే డే సూార్తితో ని జిల్లాలోని కార్మిక వర్గం ఉద్యోగ వర్గం. నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా. కార్మిక వర్గ సమస్యలైన కనీస వేతనాలు ఉద్యోగ భద్రత పనిగంటలు. పిఎఫ్ పెన్షన్ ప్రమాద బీమా తదితర సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతులు గిట్టుబాటు ధర కొరకు. సాగునీటి కోసం. కనీస మద్దతు ధర చట్టం కోసం. దళితులు గిరిజనులు మైనార్టీలు బలహీనవర్గాల ప్రజలు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు రావాలని. ప్రభుత్వ రంగ సంస్థలు ఉండాలని. విద్యార్థులు నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు ఇతర ప్రజానీకాన్ని కలుపుకొని కేంద్రం బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఆపరేషన్ కగారకు వ్యతిరేకంగా సమరసిల పోరాటాలకు సిద్ధం కావాలని 139వ మే డే సందరరేగా సిపిఐ పార్టీ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి. జంపాల రవీందర్. సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా. పిలుపునిచ్చారు. మేడే కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముత్యాల రాజు. పట్టణ కార్యదర్శి బోడ రమేష్. సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. తవిటి నారాయణ. మండల కమిటీ సభ్యులు. బుడిమే సదయ్య. మామిడి నటరాజ్. అనంతగిరి రవి. మంకిడి కృష?. సాంబయ్య. పోతయ్య. వాసం రమేష్. మట్టేవాడ పెద్దరాజయ్య. చీడం మహేందర్. సేవల సంపత్. సురేష్. గుంజ రమేష్. కోయడ లక్ష్మి. మర్రి స్వామి. వినోద్. పాల్గొన్నారు.

## సాయి డెవలపర్స్ ఆఫీస్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా బ్యూరో : మే 1(పల్లె వెలుగు ములుగు జిల్లాకేంద్రంలో బండారుపల్లి రోడ్డుకు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి డెవలపర్స్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వెనుకబడిన ములుగు ప్రాంతములో ఇలాంటి సంస్థలు ఏర్పాటు జరగటం మూలాన అభివృద్ధి చెందుతుందని ములుగు జిల్లా ప్రశాంత్ వాతావరణం టూరిజం పరంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతం జిల్లా కేంద్రములో సుందరమైన ప్రకృతి అందాలు ఉన్నాయని శ్రీ సాయి డెవలపర్స్ ములుగు లో మంచి మంచి కార్యక్రమాలు చేసి అభివృద్ధి చేయాలని ఈ ప్రాంతములో ఉండడానికి అందరూ



ఇష్టపడుతున్నారు అని మంత్రి అన్నారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## "మేడే స్పూర్తి తో కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి,




ములుగు జిల్లా బ్యూరో : మే1(పల్లె వెలుగు ) గురువారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యశాల, వ్యవసాయ మార్కెట్ యార్డు, మజీద్ సెంటర్ ల తో పాటుగా ములుగు మండలం లోని ప్రతీ గ్రామంలో మేడే జెండాలను ఆవిష్కరించు కోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గౌరవ డాక్టర్, సీతక్క గారు, ఏరియా వైద్యశాలలో మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ 8,గంటల పనివిదానం కోసం జరిగిన పోరాటం నుండి ఉదవించిన జెండా నే ఈ మేడే అన్నారు ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మేడే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉపయోగపడే 44, కార్మిక చట్టాలను 4 కోడ్స్ గా కుదించడం వలన లక్షలాది మంది కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుంది అన్నారు, ఇదంతా కార్పొరేట్ యాజమన్యాలకు కార్మకుల కష్టాన్ని దోసిపెట్టడం కోసమే అన్నారు ఇంకా కనీస వేతనాల చట్టం అమలు చేయడం లేదు అన్నారు, అందుకే పోరాటాలు అనివార్యం అన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, గారు మాట్లాడుతూ కార్మిక వర్గం కనీస వేతనాల కోసం, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు,, పాల్గొన్నారు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంధరర్, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం డి అంజద్ పాష, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఏఐటియుసి నాయకులు, ఇంజం కొమురయ్య,బోడ రమేష్, మెడికల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాస్, కార్యదర్శి పెదకాసు వినోద్,అజిత, భాస్కర్, అనిల్, సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కేతపాక సుమన్,రొంటాల రమేష్,మొలుగూరి రాంబాబు, భిక్షపతి, రఘు, భిక్షపతి,పైడి, తదితరులు పాల్గొన్నారు లావుడ్య రాములు,నరేష్, నటరాజ్ ,రత్నం సాంబయ్య, నరేష్,కొయ్యడ లక్ష్మి కార్మికులు పాల్గొన్నారు



## పది ఫలితాలలో 535 మార్కులు సాధించిన బొమ్మ ఐశ్వర్య...



భూపాల్ పల్లి జిల్లా మే 1 పల్లె వెలుగు ) ఇటీవల విడుదలైన పది ఫలితాలలో గోరు కొత్తపెల్లి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మ ఎల్ల స్వామి సరిత ల కుమార్తె అయిన బొమ్మ ఐశ్వర్య పది ఫలితాలలో 600 మార్కులకు గాను 535 మార్కులు సాధించడంతో బొమ్మ ఐశ్వర్యను నిజాం పల్లె గ్రామస్తులు అభినందించడం జరిగింది . చిన్నప్పటినుండి విద్యనభ్యసించడంలో పట్టుదలతో చదివితే అధిక మార్కులు సాధించడం సాధ్యమవుతుందని ఐశ్వర్య చెప్పారు. బొమ్మ ఐశ్వర్య చిన్నప్పటినుండే గవర్నమెంట్ హై స్కూల్లో చదివి విద్యనభ్యసించి 535 మార్కులు సాధించడంతో కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com